# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్

శనివారం 20 జూలై 2024

పేజీలు : 14


## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు త్వరగా పూర్తి చేయాలి

★జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ★గోదుమగూడ,జైదపల్లిల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలించిన కలెక్టర్



వికారాబాద్,మేజర్‌న్యూస్(జూలై19 ):అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం ఆయన వికారాబాద్ మండలంలోని గోదుమగూడ, జైదుపల్లి గ్రామ పంచాయతీలలో అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబంధించిన పనులను అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతితో కలిసి పరిశీలించారు. మిగతా 2లో

### తహసీల్దార్ కార్యాలయంలోనే

# తన్నుకున్నారు..!



- రియల్ వ్యాపారుల మధ్య గొడవ
- ఇరు వర్గాలు సిరిపురం గ్రామస్తులే..
- ఎంఆర్‌ఓ కార్యాలయంలో ఒకరిపై ఒకరు దాడులు
- భయంతో పరుగులు తీసిన కార్యాలయ సిబ్బంది
- ఒకరిపై కేసు నమోదు

మర్పల్లి తహసీల్దార్ కార్యాలయం

మర్పల్లి, మేజర్‌న్యూస్ (జులై 19): ఇనాం భూముల విషయమై సర్వేనెంబర్లు 461, 462 విషయమై మాట, మాట, పెరిగి తహసీల్దార్ కార్యాలయంలో ఇరువర్గాలవారు పరస్పర దాడులు చేసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా మర్పల్లి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికులు.. తెలిపిన వివరాల ప్రకారం.. సిరిపురం గ్రామంలో గత కొన్ని రోజులుగా ఇనాం భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం పలువురు రైతులు మీసేవాలో ధరఖాస్తులు చేసుకోని పరిష్కరించుకుంటున్నారు. మిగతా 3లో




కార్యాలయంలో పరస్పరం దాడులు చేసుకుంటున్న దృశ్యం

# రైతు రుణమాఫీ పట్ల హర్షం

- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
- రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో పథకాలు అమలు
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 19) : రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో పథకాలు అమలు చేస్తున్న రైతు బాంధవుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనీ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మెధక్‌పల్లి, గట్టిప్పలపల్లి, చౌధర్‌పల్లి గ్రామాలలో ప్రజలు రైతు రుణమాఫి సంబరాలు నిర్వహించిగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గోన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. రుణమాఫీ రైతుల ఖాతాలలో జమ చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ మిగతా 2లో

# హాజిపల్లి ప్రగతికి మరింత వన్నె తెస్తా

- కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారం సుదర్శన్ - ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జులై 19) : దేశంలోనే ఆదర్శ గ్రామమైన హాజిపల్లి గ్రామ ప్రగతికి మరింత వన్నె తెస్తానని కాంగ్రెస్ పార్టీ ఫరూఖ్‌నగర్ మండల వర్కింగ్‌ప్రెసిడెంట్ సింగారం సుదర్శన్ అన్నారు. సింగారం సుదర్శన్ ఆధ్వర్యంలో గ్రామంలో శుక్రవారం పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలని, అప్పుడే అంటు వ్యాధులు ప్రభలే అవకాశ ం ఉండదన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామాన్ని ప్రగతిలో మరింత ముందుకు తీసుకెళతానన్నారు. దేశంలోనే ఆదర్శ గ్రామమైన హాజిపల్లి కీర్తి ప్రతిష్ఠలను పెంపొందించేందుకు తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణతోపాటు రహదారికి ఇరువైపుల ఉన్న చెట్ల పొదలను శుభ్రం చేశారు.

# గుంతలమయమైన దాదాపూర్ బిటి రోడ్

### రోడ్ మరమ్మతులు చేయించాలి



గుంతలమయమైన రోడ్డు

దోమ, మేజర్‌న్యూస్ (జులై 19): వర్షాకాల సమయంలో ఉన్న ఇబ్బందులు చాలవు అన్నట్లు వాటికి తోడుగా రోడ్లపై గుంతలతో ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు చాలా ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామ మధ్యలో ఉన్న బిటి రోడ్ గత 10 సంవత్సరాలుగా గుంతలు ఏర్పడి ప్రజలందరు ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. గతంలో గ్రామపంచాయతీ నిధులతో కొంత మరమ్మతులు చేసినప్పటికీ మళ్ళీ తిరిగి గుంతలు ఏర్పడుతున్నాయి. ఈ సమస్య గురించి ఎన్నో సార్లు ఆర్ -బి అధికారుల, స్థానిక ఎమ్మెల్యేదృష్టికి కూడా తీసుకెళ్లారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదు. శుక్రవారం ఎంతో మంది ప్రయాణికులు పనుల నిమిత్తం వెళ్లే ఈ దారిలో ఇలాంటి గుంతల వల్ల అవస్థలు పడాల్సి వస్తుంది. మిగతా 3లో

## సీజన్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి వుండాలి

**– మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 19): వర్షాకాలం నేపథ్యంలో అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా వుండాలని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్ కోరారు. ఇండ్ల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా వుంచుకోవడంతో పాటు ఇండ్ల సమీపంలో వర్షపునీరు నిల్వ ఉండకుండ చూసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటిలో శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక 11వ వార్డు ఆదర్శనగర్ కాలనీలో మున్సిపల్ కమీషనర్ వసంత ఆధ్వర్యంలో వనమహోత్సవంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు బైకని యాదమ్మశ్రీశైలం, చెన్నకేశవులు మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బందితో కలిసి ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవాన్ని ప్రజలంతా విజయవంతం చేసి ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది రామకృష్ణ,, మహబూబ్ కాలనీవాసులు మత్తయ్య, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

## యువకులు స్వయం ఉపాదితో ముందుకు సాగాలి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 19) : నేటి యువతా ప్రభుత్వ ఉద్యోగాల గురించి వేచిచూడకుండా స్వయం ఉపాది మార్గాల ద్వార ముందుకు సాగాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిదిలోని వెంకటపూర్ గ్రామానికి చెందిన మద్దూరు వెంకటయ్య, అతని కుమారులు వెంకటాపూర్ గెట్ వద్ద నూతంగా పెట్టిన టిఫిన్ సెంటర్, చికెన్ షాప్సను ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హాజరై రుబ్బన కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కాడమోనీ శ్రీశైలం, ముద్దిరాజ్ సంఘం తుమ్మల రామస్వామి, సత్యం, రూప్లా నాయక్, రాజు, భాస్కర్, పత్యేనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి మల్‌రెడ్డి రాంరెడ్డి ఎనలేని కృషి

**- ఆయన నివాసంలో శాలువాతో సన్మానం**

**- మాజీ ఎంపీపీ రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్**



యాచారం మేజర్ న్యూస్ ( జులై 19): తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి ని ఆయన నివాసం జూబ్లీహిల్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్చంతో మాజీ ఎంపీపీ రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎనలేని కృషి చేశాడని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా పోటీచేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచారు. ముఖ్యమంత్రి రామ్ రెడ్డి ని గుర్తించి ఈ పదవి బాధ్యతలు ఇవ్వడం ఇబ్రహీంపట్నం కార్యకర్తలకు చాలా సంతోషమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూదిని వేణుగోపాల్ రెడ్డి, మారేడుపల్లి మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

## అంటు వ్యాధుల నివారణ అందరి బాధ్యత



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జులై 19): అంటు వ్యాధులను నివారించాల్సిన బాధ్యత అందరిపై ఉందని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్ అన్నారు. పట్టణంలోని 24వ వార్డులో పర్యటించిన చైర్మన్ మాట్లాడుతూ.. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. నీటి సంపుల్లో వారం రోజులకు మించి నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. తడి, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రేటికల్ నందీశ్వర్, మున్సిపల్ సిబ్బంది సాయిబాబా, రమేష్, జవాన్ మల్లేష్, కాలనీవాసులు, పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పట్ల హర్షం



**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్ర చరిత్రలో చెరగని అధ్యాయం, రాజశేఖర్ రెడ్డిని మరిపిస్తూ, 70 లక్షల రైతుల కుటుంబాల వెలుగులు నింపుతూ, సుమారుగా 33 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి రైతు బంధువుగా మారిన మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికీ తెలంగాణ రైతులందరి తరుపునా ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. చేసి చూపించింది మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి, డిసిసి జిల్లా అధ్యక్షులు భగవాన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి అంజయ్య గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, తాలూకా సోషల్ మీడియా ఇన్చార్జి అజీమ్, బ్లాక్ కాంగ్రెస్ జర్నల్ సెక్రెటరీడిగ్రీ కృష్ణ, సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మాజీ ఎంపీపీ రఘు రాములు, మాజీ ఎంపీటీసీ రాములు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు విష్ణు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు రమేష్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెల్జాల్ శ్రీనివాసమూర్తి, డేవిడ్, మాజీ ఎంపిటిసి అంబాజీ, దేవుని పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, చీపునుంతల మాజీ సర్పంచ్ రఘుపతి, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, జూలపల్లి మాజీ సర్పంచ్ జయపాల్ రెడ్డి, కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేణు రెడ్డి, చంద్రారెడ్డి, హరి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ అజీమ్, జిల్లెల్ల శ్రీశైలంయాదవ్, తిరుపతి గౌడ్, జగ్గారెడ్డి, బోల్ల యాదగిరిముదిరాజ్, శేఖర్, పబ్బ వెంకటేష్ , మల్లేష్ , షాబుద్దీన్, తలకొండపల్లి గ్రామ అధ్యక్షులు రమేష్ , యూత్ కాంగ్రెస్ నాయకులు శంకర్, శివ, మహేష్, గౌస్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు త్వరగా పూర్తి చేయాలి



**మొదటిపేజీ తరువాయి...** అదే విధంగా అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వినయ్ కుమార్,ఎంపిఓ నాగరాజు,ఎంఈఓ బాబుసింగ్,ఎపిఎం,స్కూల్ ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు మరియు సూపర్వైజర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( జూలై 19): మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి ప్రభుత్వ పాఠశాలను అకస్మిక తనిఖి చేశారు. శుక్రవారం నియోజకవ ర్గంలోని మీర్‌పేట్‌మున్సిపాలిటీ కార్పోరేషన్ పరిధిలోని దాతునగర్ ప్రభుత్వ పాఠశాలను తనిఖి చేసి విద్యార్థులతో మాట్లాడి విద్యా విధాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్‌లు అందజేసి, బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరుతీసుకరావాలని సూచించారు.

## కందుకూరు వారాంతపు సంత వేలం పాట రూ.4.22 లక్షలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 19): కందుకూరు మండల కేంద్రంలో వారాంతపు సంత రూ.4 లక్షల 22,542/ పలికింది. శుక్రవారం కందుకూరు గ్రామ పంచాయతీ కార్యాయంలో ప్రత్యేక అధికారి బి.సరిత సమక్షంలో వేలం పాట నిర్వహించారు. మొదటగా వేలం పాటలో 6 మంది పాల్గొనగా కందుకూరు గ్రామానికి చెందిన ఎడ్ల కృష్ణ అధిక ధర పాడి వేలం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి జి.విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వి.సురేందర్ గౌడ్, కారోబార్లు శ్రీధర్‌రెడ్డి, కె.బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంతలు పూడ్చివేత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 19) ః హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారి చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్ ముందు గుంతలు పడి వర్షపు నీరు నిలిచి ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన చేవెళ్లకు చెందిన దండు సత్తయ్య మానవత్వం చాటుకున్నారు. గుంతలు పడ్డ రోడ్డుపై ట్రాఫిక్ పోలీసుల సహాయంతో సిమెంట్, కంకర వేసి గుంతలను పూడ్చారు. దండు సత్తయ్య చేసిన పనికి పలువురు అభినందించారు.

# క్రికెట్ గ్రౌండ్ పనులను పూర్తి చేయాలి..



మణికొండ, మేజర్ న్యూస్(జులై 19)ః క్రికెట్ గ్రౌండ్ పనులను పూర్తి చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడి అన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపల్‌లోని 13వ వార్డులో లక్ష్మీనగర్ పార్కు పనులని తొందరగా కంప్లీట్ చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. అంతేకాకుండా క్రికెట్ గ్రౌండ్‌ని క్లీన్ చేసి బండరాళ్లను అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ. సంజీవ్‌రెడ్డి, వర్క్ ఇన్స్‌పెక్టర్ రమేష్, రవికాంత్‌రెడ్డి, కాంట్రక్టర్ కట్ట బ్రహ్మన్న, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలోనే తన్నుకున్నారు..!

**మొదటిపేజీ తరువాయి...** అందులో బాగంగానే శుక్రవారం నాడు సిరిపురం గ్రామానికి చెందిన మైసగల్ల నర్సిములు మరికొందరు రైతులు. అదేగ్రామానికి చెందిన నిమ్మగల్ల మాజీర్ రావు అతియాన్ మల్లెశం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన రోడ్ల జయరాజు మరికొందరు వచ్చి ఇరువురు తహసీల్దార్‌తో చర్చించారు. గిర్దావార్ గదిలో నర్సిములు వర్గం అప్పటికే కూర్చోనగా అప్పుడే ఇనాం భూముల విషయమై తహసీల్దార్ మాట్లాడి మానిక్ రావు, దోడ్ల జయరాజులు గిర్దావార్ గదిలోకి వచ్చి వారు గిర్దావార్వార్ మాట్లాడుతుండగా మీరెంత అంటే మీరెంత అంటూ ఇరువర్గాల వారు తిట్టుకుంటు సరస్పరం దాడులు చేసుకున్నారు. దింతో గిర్దావార్ టేబుల్పై ఉన్న రూల్ కట్టె,


దాడిలో గాయపడిన మాణిక్‌రావు

సెచర్ వేయిట్కి జయరాజుపై దాడి చేయగా మాణిక్రావు అడ్డగించడంతో అతనిపై నర్సిములు దాడి చేయడంతో అతనికి గాయం అయ్యి రక్తం కారింది. అప్పటికే గిర్దాబార్, మరో వ్యక్తి ఇక్కడ పోట్లాడుకోవద్దని, మీరేమైనా ఉంటే భయట మాట్లాడుకోవాలని రువర్గాలవారికి నచ్చ చెప్పుచూ సముదాయించిన వారు వినిపియకోక దాడులు చేసుకోవడంపై కార్యాలయ సిబ్బంది భయాందోళనకు గురైయ్యారు. వివిధ ప్రాంతాలనుండి రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన రైతులు ఈసంఘటనతో తీవ్ర భయాందోళనకు గురైయ్యారు.

కొందరు భయటకు పరుగెత్తగా మరికొందరు దాడి జరుగుతున్న సంఘటనను వీడియోలు తీయడం అప్పటికప్పుడే సామాజిక మాధ్యమాల్లో ప్లే కావడంతో వైరల్ గా మారాయి. ఈ విషయమై తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ సురేష్ కార్యాలయానికి వచ్చి గిర్దావార్తో పాటు కార్యాలయంలో ఉన్న పలువురు వ్యక్తులను వరస్పర దాడికి సంబందించి పూర్తి వివరాలను అడిగితెలుసుని అక్కడ ఉన్న రూలి కట్టెను, సెవర్ వేయిట్ను స్వాధీనం చేసుకుని మాజీరావు పిర్యాదు మేరకు నర్సిములుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పెర్కోన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ!

- అడ్డగోలుగా ఫీజుల వసూలు
- పాఠశాలలోనే యూనిఫాంలు, పుస్తకాల విక్రయం
- విద్యా హక్కు చట్టానికి తూట్లు
- లబోదిబోమంటున్న తల్లిదండ్రులు
- ఉదాసీన వైఖరిలో విద్యాశాఖాధికారులు


సరైన వసతులు లేని పేరు లేని ఓక్లె ఇంటర్నేషనల్ పాఠశాల


పేరు లేని ఓక్లె ఇంటర్నేషనల్ పాఠశాల

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 19) :మేడ్చల్ మండలంలో ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీకి అడ్డూ అదుపులేకుండపోతుంది. వ్యాపార ధోరణితో యాజమాన్యాలు వ్యవహరిస్తుండడంతో సామాన్యుడికి ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారుతోంది. ఎంతో కష్టపడి సంపాదించినదంతా పిల్లల చదువుకే ఖర్చవుతుండడంతో పేద, మధ్యతరగతి వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోంది. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదివించాలంటేనే జంకుతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టారీతిన ఫీజులను వసూళ్లు చేస్తున్నాయి. తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చదివించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. పాఠశాల, కళాశాలల్లో ఫీజులకు తోడు యూనిఫాంలు, పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బస్సు ఫీజులంటూ వసూలు చేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంటే చాలు తల్లిదండ్రులు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. కొంతమంది వడ్డీలకు డబ్బులు తీసుకువచ్చి పిల్లలను చదివిస్తూ అప్పుల పాలవుతున్నారు.

మేడ్చల్ మండలంలో ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండపోతోంది. వ్యాపార ధోరణితో యాజమాన్యాలు ఉండడంతో సామాన్యుడికి ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారుతోంది. ఎంతో కష్టపడి సంపాదించినదంతా పిల్లల చదువుకే ఖర్చు కావడంతో పేద, మధ్యతరగతి వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోంది. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదివించాలంటేనే జంకుతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టారీతిన ఫీజులు వసూళ్లు చేస్తున్నాయి.

**ఫీజులతో పాటు పుస్తకాల రేట్ల పెంపు:** గతేడాది కన్నా ఈ విద్యా సంవత్సరం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు 10 నుంచి 30 శాతం వరకు ఫీజులను పెంచాయి. దీనికి తోడు పుస్తకాలు, నోటు పుస్తకాల రేట్లు 10 శాతం పెరగడం తల్లిదండ్రులకు అదనపు భారంగా మారింది. మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్ల కోసం డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని నియంత్రించడంలో విఫలమవుతున్నారు. ప్రతి ఏడాది ప్రైవేట్ విద్యాసంస్థలు యథేచ్ఛగా దోపిడీకి పాల్పడుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. పట్టణంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉన్న ఒక్లె ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వాహకులు ఏ.సి.ఎం పాఠశాల పేరుతో ఉన్న అనుమతితోనే ఓక్లె ఇంటర్నేషనల్ స్కూల్ ను నడిపిస్తున్నారని అసలు పాఠశాలకు అనుమతి లేకున్నా, విద్యార్థులకు మూత్రశాలలు పరిశుభ్రంగా లేకున్నా, సదరు పాఠశాలలో కనీస వసతులు లేకున్న వేలకు వేలు ఫీజులు చెల్లించుకుని పాఠశాలను నిర్వహిస్తున్నారు. చదువు చెప్పే అధ్యాపకులు సీబీఎస్సీ సిలబస్ చెబుతామని చెప్పి పాఠశాలలో చేర్పించుకుని రాష్ట్ర సిలబస్ చెప్పడంతో జింక వామిక అనే విద్యార్థి తండ్రి జింక సాయి కుమార్ మరో పాఠశాలకు మార్చారు. అప్పటి వరకు వామిక పేరుతో రూ.24,160 పాఠశాలకు చెల్లించినవి తిరిగి చెల్లించమని అడగడంతో మేము ఇవ్వము ఏం చేసుకుంటారో చేసుకోండి అని బెదిరిస్తున్నారని సదరు జింక సాయి కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

**వసతుల పేరిట దోపిడీ :** ఈ విద్యా సంవత్సరం మండలలో కొత్తగా పాఠశాలలు పుట్టుకొచ్చాయి. అర్హత లేని వారు విద్యా సంస్థలను నడుపుతూ నయా దోపిడీకి శ్రీకారం చుడుతున్నారు. తమ వద్ద కొన్ని ప్రత్యేకమైన వసతులు, తరగతులు ఉంటాయని చెబుతూ తల్లిదండ్రుల నుంచి యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు తప్పని పరిస్థితిలో ఫీజులను చెల్లిస్తున్నారు. నగరాలకు వెళ్లి తమ పిల్లలను చదివించలేని పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలు ఇక్కడే స్థానికంగా ప్రైవేట్ స్కూళ్లలో చదివిస్తున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఫీజులను పెంచేసి దోపిడీకి పాల్పడుతున్నాయి. మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్.కే.జీ, యూ.కే.జీ, నర్సరీ తరగతుల ఫీజులే రూ.50వేల వరకు ఉన్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు నోట్ పుస్తకాలు, డ్రెస్సులు, బస్సు ఫీజులతో తల్లిదండ్రులు అప్పుల.పాలవుతున్నారు.

**పాఠశాలల్లోనే పుస్తకాల విక్రయాలు:** ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, నోట్ పుస్తకాలు అమ్మవద్దని స్పష్టమైన నిబంధనలు ఉన్నా పట్టించుకునేవారే కరువయ్యారు. అడ్మిషన్ తీసుకోగానే తమ పాఠశాలలోనే పుస్తకాలు, పాఠశాల దుస్తులను విక్రయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. హెూల్సేల్ రేట్లకు పుస్తకాలు, నోట్ పుస్తకాలను కొనుగోలు చేస్తున్న పాఠశాలలు వాటిని ఎమ్మార్పీకి విక్రయిస్తున్నారు. గత విద్యా సంవత్సరం ఒక్కో తరగతికి రూ.3 వేల నుంచి 4 వేలు ఉన్న పుస్తకాల ధరలు ఈ విద్యా సంవత్సరం రూ. 6వేల నుంచి రూ.7 వేల వరకు పెరిగాయి. ఫీజుల నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఎక్కడా ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. నోటీసు బోర్డులపై పాఠశాల ఫీజుతో పాటు పరీక్ష ఫీజును ప్రదర్శించాల్సి ఉన్నా అది అమలు కావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉత్తర్వులు, ఆదేశాలను విద్యాహక్కు చట్టాన్ని ప్రైవేట్ పాఠశాలలు అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


ట్రాన్స్పోర్ట్‌తో కలిపి లక్షల్లో ఫీజులు ఉన్న సిఎంఆర్ స్కూల్

# గుంతలమయమైన దాదాపూర్ బిటి రోడ్

**మొదటిపేజీ తరువాయి...**
దాదాపూర్ గ్రామంలో ఉన్న పాఠశాలకు చుట్టుప్రక్కల ఉన్న వివిధ గ్రామాల నుండి ఎంతో మంది విద్యార్థులు కాలినడకన వస్తుంటారు, ఈ గుంతల వల్ల విద్యార్థులు జారీ బురదలో పడిపోవడం, వాహనాలు జారీ పడిపోవడం వంటివి జరగడంతో రోజువారి పనులకు ఇబ్బందిగా మారింది. రాత్రి సమయంలో అయితే ఎంతో మంది ద్విచక్ర వాహనదారులు ఇక్కడ కిందపడి వెళ్లాల్సి వస్తుంది, నిరంతరం ఎంతో రద్దీగా ఉండే ఈ రోడ్డు పై గుంతలు ఏర్పడటం చాలా ఇబ్బందులకు గురిచేస్తుంది. ఈ సమస్యపై స్థానిక ఏమ్మెల్యే మరియు ఆర్ –బి అధికారులు స్పందించి దాదాపూర్ రోడ్డు పై ఏర్పడిన గుంతలను సందర్శించి ఇక్కడ ప్రస్తుతానికి మరమ్మత్తులు చేసేటట్లు, ఒక్క కల్వర్టు మంజూరు కూడా చెయ్యాలని స్థానిక గ్రామప్రజలు అందరూ కోరారు, లేనిచో త్వరలో వివిధ అధికారుల కార్యాలయాలను ముట్టడి చేస్తాం అని గ్రామస్తులు తెలియజేశారు.

# ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి సన్మానం


ఎంపిని సన్మానిస్తున్న దృశ్యం.

యాలాల మేజర్ న్యూస్ (జులై 19) తాండూరు పట్టణంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డికి యాలాల బిసి సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉపరి రమేష్ కుమార్, మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, మాజీ సర్పంచ్ దేవనూర్ యూవ నాయకులు ఆకుల శివకుమార్, యాలాల మండల బీసీ సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణ చారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం


కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న పార్టీ నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూలై 19): బొంరాస్‌పేట్ మండల పరిధిలోని హకీంపేట్ గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి అభిమాని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నడిమింటి శ్రీనివాస్ శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ కుమార్ రెడ్డి



కుల్కచర్ల మేజర్ న్యూస్ (జూలై 19): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యం లో కొందరు సైబర్ నేరస్థులు ఎదో బ్యాంకు పేరిట వాట్స్ యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు సైబర్ నేరాలకుపాల్పడతారని ఎస్ఐ అన్వేష్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో ఫేక్ ఫైల్స్ పంపిస్తున్నారుని ఫేక్ ఫైల్స్ ను ఆమోదిస్తేమన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లిపోతుందని ఆయన తెలిపారు.దీని ద్వారా సైబర్ నేరస్థులు మనగూగుల్ పే ఫోన్ పే,యూపీ ద్వారా డబ్బులు దోచేస్తున్నారని ఆయన తెలిపారు. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయ్యాలని తెలిపారు.

# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

## రైతు సంఘం జిల్లా కార్యదర్శి జీ.సురేశ్‌కుమార్



కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 19): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేయడం హర్షనీయమని రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీలో ఎలాంటి షరతులు లేకుండా ప్రతీ రైతుకు వర్తింపచేయాలన్నారు. 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 13 వరకు రుణమాఫీ అమలు నిబంధన ఉంటే చాలా మంది రైతులు నష్టపోతారని తెలిపారు. ఈ నిబంధనను తొలగించి ప్రతీ రైతుకు రూ. 2లక్షల రుణమాఫీ వర్తించేలా చూడాలన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

★ ఫాంలాండ్ చేసిన క్రయవిక్రయాలు చేస్తున్న రియల్టర్ ★ అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన పులిమామిడి గ్రామస్తులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 19): ప్రభుత్వ భూమిని కబ్జాచేసి ఫాంలాండ్ చేసి క్రయవిక్రయాలు చేస్తున్న రియల్ ఎస్టేరి వ్యాపారి పూర్ణ చంద్రారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కందుకూరు మండలం పులిమామిడి గ్రామస్తులు విన్నవించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భూపరిపాలన అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి, జిల్లా స్పెషల్ కో ఆపరేటివ్ జివి రాజులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పులిమామిడి రెవెన్యూ సర్వేనంబర్లు 76,77,78,79 లలో పూర్ణ చంద్రారెడ్డి అను రియల్‌ఎస్టేట్ వ్యాపారి భూమి కొనుగోలు చేశారు. దీనిని ఆసరగా చేసుకుని 77 సర్వేనంబర్‌లో ఉన్న 7 ఎకరాల 13 గుంటల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. దీంతో పాటు పులిమామిడి నుండి గట్టుపల్లి గ్రామానికి నక్షబాటను సైతం కబ్జా చేశారని తెలిపారు. ప్రభుత్వ భూమిలో ఫాంలాండ్ చేసి క్రయవిక్రయాలు జరిపారని వివరించారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టడమే కాకుండా విలాసవంతమైన గెస్ట్ హౌజ్,చేపల చెరువు, గొర్రెల షెడ్‌ను నిర్మించారన్నారు. అట్టి ఫాంలాండ్‌లో నిబంధలకు విరుద్దంగా అభివృద్ధి పనులు, విద్యుత్ స్థంబాలు,30 –40 పీట్ల బీటీ రోడ్లు వేసారని, గజాలలో డబ్బులు తీసుకుని గుంటలలోరిజిస్ట్రేషన్లు చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. గతంలో కందుకూరు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌కు విన్నవించుకున్న, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. 77 సర్వేనంబర్‌లోని ప్రభుత్వ భూమిని కాపాడి, నక్షబాట నుండి పులిమామిడి, ఆకన్‌పల్లి గ్రామాల ప్రజలకు రాకపోకల సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించి, భూమిని కబ్జా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈసందర్భంగా ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హమీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో ఆనేగొని దామోదర్ గౌడ్, బుక్క పాండురంగారెడ్డి, చింతకింది రమేష్, తిమ్మగళ్ల శేఖర్, పాపగళ్ల రవీందర్‌లు ఉన్నారు.

# గ్రామాలు, తాండాల సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

★కొల్కులపల్లి ఎస్సీ కాలనీలో రూ.10లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 19): గ్రామాలు, తాండాల సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి శాయశక్తులా కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలోని మల్లు అనంతరాములు కాలనీలో మహత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం నిధులు 10లక్షల రూపాయలతో చేపట్టిన రెండు సిసిరోడ్లకు శుక్రవారం తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, తాజా మాజీ జడ్పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు , కలకొండ తాజా మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని



దళపతిగౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి సిసిరోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యేతో పాటు తాజా మాజీ ప్రజాప్రతినిధులను బికెఆర్, కాలనీవాసులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లు అనంతరాములు కాలనీవాసులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పడాల కృష్ణయ్య, పడాల (అగ్గి) రాములు, పోలె యాదయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు పడాల రమేష్, జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, మేరావత్ రమేష్‌నాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ అవుట్ లేట్ పనులు త్వరగా పూర్తి చేయించండి

ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేసిన గ్రీన్ సిటీ అసోసియేషన్ సభ్యులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 19):జల్ పల్లి మున్సిపాలిటి గ్రీన్ సిటిలో భూగర్భ డ్రైనేజీ అవుట్ లేట్ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రీన్ సిటి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ వాజీద్, ఉపాధ్యక్షుడు మఖ్సుద్ అహ్మద్ లు మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కోరారు. గురువారం జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.గ్రీన్ సిటిలో భూగర్భ డ్రైనేజ్ లేకపోవడంతో మురుగు నీరు భూమిలోకి వెళ్లి భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి అన్నారు. దీంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు.అవుట్ లేట్ పనులు త్వరగా పూర్తి అయితే పరిసర బస్తీల డ్రైనేజీ నీరు కూడా అందులోకి వెళ్తాయన్నారు. డ్రైనేజీ అవుట్ లైన్ పనులు త్వరగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.భూగర్భ డ్రైనేజీ,అవుట్ లేట్ లైన్ పనుల కోసం పైప్ లు కూడ వచ్చాయాని,వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు ఇబ్బందులకు గురవుతారని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వివరించారు.ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే కమిషనర్ తో మాట్లాడి పనులు త్వరగా జరిగేలా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్లా సాది,కో ఆప్షన్ సభ్యుడు సూరెడ్డి కృష్ణా రెడ్డి,కౌన్సిలర్లు ఫాహమిద ఆఫ్జల్, హాసన్ షా,నాయకులు షర్ఫుద్దీన్ హమేద్, సాయిద్ పటేల్, మన్నాన్, తదితరులు పాల్గొన్నారు.

# మీర్‌పేట్ డిప్యూటి మేయర్‌పై వీగిపోయిన అవిశ్వాసం



బాలాపూర్, మేజర్‌న్యూస్( జూలై 19): మీర్‌పేట్ కార్పోరేషన్ బీఆర్‌ఎస్ పార్టీ డిప్యూటి మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి పై పెట్టిన అవిశ్వాస తీర్మాణం వీగిపోయింది. గతంలో ఇదే విధంగా మీర్‌పేట్ మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహన్‌పై వీగిపోయిన మాదిరిగానే కోరం లేక డిప్యూటి మేయర్‌పై పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. శుక్రవారం మున్సిపల్ సమావేశ మందిరంలో విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ... తనపైపెట్టిన అవిశ్వాస తీర్మాణం వీగిపోయినందుకు తన ఆలోచన చతురతతో అన్ని విధాల అనునిత్యం నా వెంట ఉండి కార్పోరేషన్ అభివృద్ధిలో మెరుగైనా అభివృద్ధి కనబరిచే తమ అభిమాన నాయకురాలు మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అని గుర్తు చేశారు. నాతోటి కార్పోరేటర్లుకు నా శక్తి సామర్థ్యాలు నా పనితీరు మెచ్చి డిప్యూటి మేయర్‌గా మరింత అభివృద్ధి సాధిస్తాననే నమ్మకంతో నా వెంట నిలిచిన వారందరికి ఋణపడి ఉంటానని తెలిపారు. అధికార దాహంతో ఎలాగైనా కుయుక్తులు పన్ని అధికారం చేజిక్కించుకోవాలని చూస్తే సరియైన సమయంలో సమాధానం ఇస్తామని విక్రమ్‌రెడ్డి అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధిని కోరుకుంటామని, సమర్థవంతమైన నాయకుడు ఉంటే అభివృద్ధి సాధ్యమని కొండంత అండగా నిలిచిన కార్పోరేటర్లకు అభినందనలు తెలిపారు. ఇంకా ఐదు నెలల కాలపరిమితిలో మరింత అభివృద్ధికి సహకరిస్తానని ఈసందర్భంగా డిప్యూటి మేయర్ తెలిపారు.

# బోనాలకు సర్వం సిద్ధం కావాలి...



మణికొండ, మేజర్ న్యూస్(జులై 19): బోనాల పండుగకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చూడాలని నరేందర్‌రెడ్డి అన్నారు. ఈనెల 28వ తారీఖున ఆదివారం జరుగబోయే బోనాల పండుగను దృష్టిలో పెట్టుకొని మణికొండ మున్సిపల్‌లోని 13వ వార్డులో పోచమ్మ టెంపుల్ దేవాలయాన్ని మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మణికొండ దేవాలయ కమిటి చైర్మన్ సి.రాజేందర్ గౌడ్ కలిసి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సి. బీరప్ప, నవజ్యోతి, యువజన సంఘం అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రెండు లక్షల ఋణమాఫీ హర్షణీయం : రాచమల్ల సురేష్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 19) : తెలంగాణ రైతులకు ఏక కాలంలో రెండు లక్షల వరకు రైతుల పంట ఋణాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రేస్ పార్టీ ప్రభూత్వం మాఫీ చేయడం హర్షించ దగ్గ పరిణామమని బీఆర్‌ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు రాచమల్ల సురేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... ఈ ఋణ మాఫీ పట్ల తెలంగాణ రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. మేము ప్రతిపక్షంలో వున్నా ఋణ మాఫీని స్వాగతిస్తున్నామన్నారు. మోదటి విడత లక్ష లోపు ఋణాల మాఫీతో 6వేల91కోట్ల రూపాయలు రైతు ఖాతాల్లో జమ చేయడం మంచిదే.. కానీ ఋణమాఫీ సాగుతో రైతు భరోసాను ఎగవేయం సమంజసం కాదన్నారు. రంగారెడ్డి జిల్లాలో 49వేల7వందల41 రైతులకు లక్షలోపు ఋణమీఫీ ద్వారా 278కోట్ల6లక్షలు చెలించారు. తె లంగాణ వ్యాప్తంగా ఎందరో భూమిలేని కౌలురైతులు వ్యవసాయ పెట్టుబడి కోసం అప్పులు చేసి భాధపడుతున్నారు వారికోసం కూడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రణాళిక ద్వారా వారిని ఆదుకోవాలని ఈ సందర్బంగా రాచమల్ల సురేష్ సూచించారు. గత ప్రభూత్వంలో రైతులకు అందించిన విధంగా రైతు భరోసా డబ్బులు సకాలంలో చె ల్లించాలని ఆయన అన్నారు. ప్రభూత్వం సకాలంలో రైతులను ఆదుకుంటేనే మన రాష్ట్రం అన్నపూర్ణగా వెలుగొందుతుందని ఈ సందర్బంగా రాచమల్ల సురేష్ అన్నారు.

# వార్డు అభివృద్ధికి కృషి

## కౌన్సిలర్ శివకుమార్‌గౌడ్



మహే శ్వరం,మేజర్‌న్యూస్(జూలై 19): వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని వార్డు కౌన్సిలర్ ఎరుకల శివకుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల నాలుగోవార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా శివ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ... మున్సిపల్ సాధరణ నిధుల నుండి సీసీ రోడ్డు పనులను ప్రాంభించామని అన్నారు.వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్లకు వేతనాలు పెంచాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 19) : ఆశా వర్కర్లకు వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాలె యాదయ్య ఆశావర్కర్లు వినతి పత్రం అంద జేశారు. ఆశా కార్యకర్తలకు రూ.18వేలు ఇవ్వాలని, పీఎఫ్,ఈఎస్ఐ, ప్రమాధ బీమా కల్పించాలన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. ఈకార్యక్రమంలో ఆశ వర్కర్లు ధనలక్ష్మి, సుగుణ, హేమలత, గీత, లావణ్య, పద్మ, బాలమణి, నిర్మల, పవని తదితరులు ఉన్నారు.

# సీఎం సభకు స్థల పరిశీలన

- శరవేగంగా నేవీ రాడార్ శంకుస్థాపనకు ఏర్పాట్లు
- హెలిపాడ్, సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



సభ స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, జిలా ఎస్పి, స్థానిక ఎమ్మెల్యే

పూడూరు మేజర్ న్యూస్ (జులై 19)ః ఈనెల 28న నేవీ రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దామగుండంలో సీఎం సభకు స్థలాన్ని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డిలుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అత్యంత ప్రతిష్టాత్మకంగా నేవీ ఆర్డర్ స్టేషన్ ను 2500 కోట్లతో నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. నేవి రాడార్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంత అభివృద్ధి,యువతకి ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, రఘునాథరెడ్డి, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్ రెడ్డి, పెంటయ్య, అజీమ్ పటేల్, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, షకీల్, శ్రీనివాస్ గుప్తా, వెంకటేశ్వర్ గుప్తా, బాదం శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

## బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మన్నె బస్వరాజ్‌యాదవ్



కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 19): రైతులకు ఏకకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2లక్షల రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని బీసీ సంఘం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు మన్నె బస్వరాజ్‌యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయడం హర్షనీయం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతురుణ మాఫీ చేస్తామని రైతులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఆశయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేయడం దేశ చరిత్రలో చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. అదే విధంగా కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూర్ చేయడంతో సీఎంకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూలై 19):
బొంరాస్‌పేట్ మండల పరిధిలోని బొట్లవనితండాలో రుణమాఫీ సంబరాల్లో భాగంగా శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి మాట నిలబెట్టుకుంద న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేశ్యానాయక్, మోతిబాయి, మెగ్యానాయక్, పిన్యా, కాలునాయక్, రాథోడ్, నాని, బాలు, రైతులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని జాతీయ రహదారిపై కాంగ్రెస్ నాయకులు మోహన్‌రెడ్డి, తోలు వెంకటయ్య, రవినాయక్, వెంకటేశ్, ప్రవీణ్, శ్రీనివాసరావు, విజయ్‌కుమార్, నర్సిములు, ఎల్లయ్య, మైమూద్ తదితరులు టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు.



# రుణ మాఫీలో సరైన నిబంధనలు పాటించని కాంగ్రెస్ సర్కార్

- ప్రతి రైతుకు రుణ మాఫీ చేయాలి
- ఎంపీ కొండాను ఘనంగా సన్మానించిన బిజెపి శ్రేణులు



ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



ఎంపీ కొండా ను సన్మనిస్థున్న నాయకులు

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 19)ః రుణ మాఫీ విషయంలో ప్రభుత్వం సరైన విధానాలను పాటించలేదు అని చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. దీంతో చాలా మంది రైతులకు అన్యాయం జరుగుతుందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు రుణ మాఫీ చేయాలని ఆయన చెప్పారు. తాండూరు పట్టణంలోనీ సైపుర్ లో గల తులసి గార్డెన్ లో శుక్రవారం నాడు బిజెపి పార్టీ నేతలు ఎంపీ కొండా ను ఘనంగా సన్మానించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ వాదంతో కాంగ్రెస్ పార్టీ పుట్టింది అని అన్నారు. బిజెపి తోనే దేశ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది అని ఆయన చెప్పారు. ప్రధాని మోడీ ఎన్నోన్నో పథకాలను అమలు చేస్తున్న రని పేర్కొన్నారు. కాంగ్రెస పార్టీ అధికారంలో కి వచ్చి కొన్ని నెలలు గడవ క ముందే ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతుందని అన్నారు. ఎంపీ ఎన్నికలలో తమకు తాండూరు నుండి మెజార్టీ రావడం అభినందనీయం అని ఆయన అన్నారు. ఇక్కడ బిజెపి పార్టీకి ఎక్కువ ఓట్లు రావు అని ఎన్నికల ముందు కొందరు ప్రచారం చేశారని ఐతే ఇక్కడి నుండే అన్నీ పార్టీ ల కన్నా బీజేపి కి మెజార్టీ ఓట్లు వచ్చాయన్నారు. తాండూరు ప్రాంతం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా అని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు ప్రాంతంలొ నెలకొని ఉన్న వివిధ రకాల సమస్యల పరిష్కారం గురించి స్థానిక నేతలు ఎంపీ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీకి చెందిన సీనియర్ నేతలు ఉప్పరి రమేష్ కుమార్, బలేశ్వర్ గుప్తా, సాయిరెడ్డి, మల్లేశం, కృష్ణ ముదిరాజ్, శాంతు, లలిత, లావణ్య, నారాయణ రెడ్డి, తొ పాటు వివిధ మండలాలకు చెందిన నేతలు పాల్గొన్నారు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డినీ పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం వీడ్కోలు

- మాజీ ఎంపిటిసి సత్యనారాయణ గౌడ్



ఉపాధ్యాయుల కృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

పూడూరు మేజర్ న్యూస్ (జులై 19)ః ఉపాధ్యాయులు చీకట్లో ఉంటూ విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపుతారని మాజీ ఎంపిటిసి సత్యనారాయణ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని కడుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు కృష్ణను ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో ఒక్కడే ఉపాధ్యాయుడిగా ఉంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన ప్రోత్సాలంతో విద్యార్థులు 10.లో మంచి ఫలితాలు సాధించారని గుర్తు చేశారు .ఎక్కడ ఉన్న తనకు మంచి ఆయురారోగ్యాలు కుటుంబ సభ్యులతో సంతోషంగా కలిసి ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నాను తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్తున్న కృష్ణ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, విద్యార్థులను తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ అధికారులు బదిలీపై వెళ్లడం సర్వసాధారణమని అన్నారు. తనకు ఇంతటి ఘన సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఫ్జల్ ఖాన్, ప్రధానోపాధ్యాయులు మోజెస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాంప్రసాద్, సంపత్, నాగేష్, హరీష్, అనూష, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మి వెంకటస్వామి గౌడ్, యాది వెంకట్ కుమార్ గౌడ్, మల్లేశం, చిన్నబందయ్య, విద్యా వాలంటీర్లు శేఖర్ కృష్ణవేణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దళారులతో రైతులు జాగ్రత్త

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జులై 19)ః
రైతులు ఈ విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఎవరైనా దళారులు రుణమాఫీ చేయిస్తామని చెబితే వారి మాటలను నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందరు రైతులకు పంద్రాగస్టు లోపల రుణమాఫీ చేస్తుందని రైతులు ఇట్టి విషయంలో ఎలాంటి అనుమానాలకు అపోహలను నమ్మవద్దని అన్నారు. ఇట్టి విషయంలో రైతులకు ఏవైనా అనుమానాలు ఉంటే మండలం లోని వ్యవసాయ శాఖ అధికారులను కానీ బ్యాంక్ అధికారులను కానీ సంప్రదించాలని ఆయన సూచించారు.

## టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడుల్లో

# నిషేధిత గుట్కా పట్టివేత



పట్టుబడిన నిషేధిత గుట్కాలను చూయిస్తున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 19): వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన దాడుల్లో ప్రభుత్వ నిషేధిత గుట్కాలు పట్టుబడినట్లు టాస్క్‌ఫోర్స్ ఇంచార్జ్ ఇన్‌స్పెక్టర్ యం. వెంకటేశం తెలిపారు. కొడంగల్ మండల పరిధిలోని రావుల్‌పల్లి గ్రామంలో శుక్రవారం జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించగా గ్రామానికి చెందిన శరణప్ప కిరణా దుకాణంలో రూ. 1,30,125 విలువ గల నిషేధిత గుట్కా ప్యాకెట్లను సీజ్ చేసి చంద్రకాంతి శరణప్పపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత గుట్కా విక్రయానికి పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పలుగుతాండ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (జులై 19)ః దోమ మండల పరిధిలోని పలుగు తాండ పాఠశాలలో శహనాజ్ మేడం సుమారు 12 సంరాలు విధులను నిర్వహించి బదిలీపై వెళ్లడం జరిగింది. వారికి శుక్రవారం పలుగుతాండ స్కూల్‌లో ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని పాఠశాల ఉపాధ్యాయుల బృందం గ్రామ ప్రజలు, విద్యార్థులు వీడ్కోలు పలకడం జరిగింది. శహనాజ్ మేడం ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ చాలా సుదీర్ఘకాలం ఈ పాఠశాలలో నేను నా సేవలను విద్యార్థులకు అందించడం జరిగింది.నేను చదువు నేర్పిన విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నారు.

నేను ఈ పాఠశాల నుండి బదిలీ పై వెళ్తున్నందుకు చాలా బాధగా ఉంది అని వారు కన్నీళ్లు పెడుతూ చాలా బాధపడటం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యదిథిగా కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్యానాయక్ హాజరై వారు మాట్లడుతూ ఉపాధ్యాయు లకు బదిలీలు సహజం అని మనం ఏస్కూల్ పనిచేసిన విద్యార్థులకు మార్గదర్శనీగా ఉండాలని విద్యార్థులకు న్యాయం చేయడంలో ఎక్కడ వేనకడుగు వేయరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జలలోద్దీన్, ఉపాధ్యాయులు చిరంజీవి సీఆర్ పీ రెడ్యానాయక్ పాఠశాల చెర్మాన్ నీలా బాయ్, అంగన్వాడీ టీచర్ లలిత, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లకు అప్పగించి మధ్యాహ్న భోజన కార్మికులకు అన్యాయం చేయవద్దు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 19): 20 ఏళ్లుగా ప్రభుత్వం అందించే చాలిచాలని ఖర్చులతో పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని, కాంట్రాక్టర్లకు అప్పగించి మధ్యాహ్న భోజన కార్మికుల పొట్ట కొట్టవద్దని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బుడ్డీరపు శ్రీనివాస్ అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల 5 వ రోజు పురస్కరించుకుని శుక్రవారం సీఐటీయు మండల క న్వీనర్ బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో మండల కార్యాలయం ఆవరణలో ధర్నాలో భాగంగా బతుకమ్మ ఆడుతూ.. నిరసన తెలిపారు. కార్యక్రమానికి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ... కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగిరాకపోతే ఈ నెల21న రంగారెడ్డి జిల్లాలో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద ఉత్తున తరలివచ్చి కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి ప్రభావతి, గీత, లక్ష్మి, సాలి, శంకర్మ, అలివేలు,భారతమ్మ, అండాలు, విజయమ్మ,లావణ్య, అశ్విని, లక్ష్మిబాయి తదితరులు పాల్గొన్నారు.

★ బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆనేగౌని దామోదర్ గౌడ్ మధ్యాహ్న భోజన కార్మికులకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు వంట చేసి భోజనం పెడుతున్న కార్మికుల పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వట్టినాగులపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 19) : సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ రైతులకు, కార్మికులకు, శ్రామికులకు అండగా ఉంటుందని నార్సింగి మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నాయకులు, రైతులు అన్నారు. రైతు రుణమాఫీ చేయడంతో శుక్రవారం వారు వట్టినాగులపల్లి వార్డు కార్యాలయం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ మాతృమూర్తికి ఘన నివాళి

### ★ఎమ్మెల్యే కసిరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతల నివాళులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ ( జూలై 19): మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షులు పులికంటి లక్ష్మయ్య, ఉపాధ్యాయసంఘాల నేతలు పులికంటి చంద్రయ్య, పులికంటి మొగులయ్యల మాతృమూర్తి పులికంటి మైసమ్మ ఇటీవలే మృతిచెందారు. ఈమేరకు శుక్రవారం బ్రాహ్మణపల్లిలో నిర్వహించిన కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, తాజా మాజీ జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, డిసిసి కార్యదర్శి, ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, ఇర్విన్, అందుగుల, మాడ్గుల, కలకొండ , చంద్రాయన్‌పల్లి గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్, అందుగుల జయలక్ష్మిరాజు, అంబల్ల జంగయ్యగౌడ్, కాట్ల యాదయ్యగౌడ్, గౌర్రె రవీందర్‌రెడ్డి, కసిరెడ్డి యాదిరెడ్డి, మాడ్గుల తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, కడ్తాల్ మండలం మక్తమాధారం తాజా మాజీ వార్డుసభ్యులు, బిజెపి ఎస్సీమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నింగ్యారి యాదగిరి, మాడ్గుల మండల కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, వివిధ మండల ఉపాధ్యాయులు, గ్రామాల కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, నేతలు మైసమ్మ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబీకులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, నల్లజెర్వు కాంగ్రెస్ నాయకులు వడ్డెపల్లి నవీన్‌గౌడ్, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, కొల్కులపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ రాజగోని రమేష్‌యాదవ్, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, కాంగ్రె స్‌నాయకులు సిరగోని సత్యంయాదవ్, బజారు, పులికంటి మైసయ్య, జెల్ల రమేష్‌గౌడ్, రడంపల్లి రమేష్, చంద్రమౌళి తదితరులున్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

### –బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 19) ః అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు అభిలాష్ మండిపడ్డారు. శుక్రవారం బీజేవైఎం నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్లను వేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం యువత కలలను కాలరాస్తున్నాయని విమర్శించారు. యువత పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న బీజేవైఎం నాయకులను అక్రమ అరెస్టులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమలను ఆపలేరని, ఇప్పటికైన నిరుద్యోగుల డిమాండ్‌లను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మధుకర్‌రెడ్డి, జైసింహారెడ్డి, నితిన్ తదితరులు ఉన్నారు.

## ఐలమ్మ విగ్రహావిష్కరణకు ఉప్పల వెంకటేష్‌కు ఆహ్వానం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 19) :ఈనెల 28వ తారీకు వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామంలో రైతాంగ సాయుధ పోరాట వీరవనిత చిట్యాల ఐలమ్మ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావలసిందిగా తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జడ్పిటీసి ఉప్పల వెంకటేష్‌ని హైదరాబాదులోని తన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందించి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణకు రావలసిందిగా రజక సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు అంకు సురేందర్, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ , భోజరాజు కాశీనాథం, డొక్కు శ్రీనివాసులు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల రుణమాఫీ పట్ల సి.ఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 19): ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామి మేరకు రైతులకు ఏకకాలంగా 2లక్షల రుణమాఫీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం పట్ల శుక్రవారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో రైతులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా 2లక్షల పంట రుణాలన్నింటిని మాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావిచేడ్ కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు జనార్దన్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు పారేష, రమేష్ గౌడ్, అంజయ్య, రాజు, నాయకులు సంతోష్, సంతోష్, రవి, పవన్, దేవేందర్,పాండు, రాఘవేందర్, వినోద్, భాస్కర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై ప్రత్యేకంగా చర్యలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 19) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్‌కార్పోరేషన్ పరిధిలోని 22వ డివిజన్‌లో ప్రజల సమస్యలపై ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు మాజీ మేయర్, కార్పొరేటర్ బుర్ర మహేందర్‌గౌడ్ వెల్లడించారు. డివిజన్ పరిధిలోని యాదవ మిత్ర కాలనీ, భారతినగర్, వినాయక్‌నగర్ కాలనీ, గాయత్రినగర్, ఆదర్శ్‌నగర్ కాలనీలలో మాజీ మేయర్ విద్యుత్ సమస్యలపై ఏఈకి వివరించారు. దీంతో స్పందించిన ఏఈ లైన్‌మెన్ ప్రసాద్‌ను పంపించారు. వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని వివరించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని స్తంభాలు, వైర్లకు చెట్ల కొమ్మలు ఉన్న చోట లో ఓల్టేజీ వంటి సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు. వాటిని సత్వరమే పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు రాజుగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి



కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి తదితరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 19): రైతు రాజుగా ఉండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే రైతు రుణమాఫీ అని తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి అన్నారు. రుణమాఫీ సంబరాల్లో భాగంగా శుక్రవారం కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి ర్యాలీగా చౌరస్తాకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకోని సాహసోపేతమైన నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్నారన్నారు. మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ అప్పజెబితే కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చారని విమర్శించారు. సోనియాగాంధీ ఇచ్చిన అభయహస్తం ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ఆరు నెలల్లో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రభుత్వం రూ.30వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. పేద కుటుంబాలకు రూ.500కే గ్యాస్‌సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి ఇంటికి 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15లోపు రూ.2 లక్షలు ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, కాంగ్రెస్ నాయకులు భాస్కర్, నయూమ్, సయ్యద్ అంజద్, టి.సాయిలు, వినోద్‌కుమార్, శంకర్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఎం.గౌసన్, ఆసిఫ్‌ఖాన్, శ్రీకాంత్, యాదిరెడ్డి, కాశప్ప, మల్లేశ్, షాకీర్, ముఖీద్, అన్వర్, మహేశ్, భీమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 19): రుణమాఫీ సంబరాల్లో భాగంగా కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేయడం హర్షణీయం అన్నారు. అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేందర్, లక్ష్మణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ

### ● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూలై 19) : ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే దోమల నివారణ సాధ్యమైతుందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ ఎన్‌టీపీసీ చౌరస్తాలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ మరుగుదొడ్లను శుభ్రం చేయించడంతో పాటు నారపల్లి ఎంఎస్ఆర్ వీకర్ సెక్షన్ కాలనీలోని పెద్ద చెరువులో ఆయిల్ బాల్స్ వేశారు. అనంతరం ఎక్సైజ్ కార్యాలయంలో, ప్రాథమిక పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రం చేసి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మరుగుదొడ్ల వద్ద, పాఠశాలలో, ఇంటి పరిసరాలలో రోజుల తరబడి నీరు నిలువ ఉండకుండా, పూల కుండీలు, టైర్లలో నీళ్ళు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, టైర్లలోని నీళ్లలో, పూల తొట్లలో, కాల్వలలో దోమల ఉత్పత్తి జరుగుతుందని, దోమల వలన విషజ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు. దోమల నివారణతోనే అంటువ్యాధులు దూరమైతాయ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వేమన్ రెడ్డి, కౌన్సిలర్లు సుర్వి సుధాల క్ష్మీ, మోటుపల్లి పోచమ్మ, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, శానిటరి ఇన్స్‌పెక్టర్ వాణి, నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, మోటుపల్లి శ్రీనివాస్, తదితర నాయకులు, ఎక్సైజ్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నారపల్లి ఎంఎస్ఆర్ వీకర్ సెక్షన్ కాలనీలోని పెద్ద చెరువులో ఆయిల్ బాల్స్ వేసిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# హెచ్‌డిసిసిబి మోమిన్‌పేట్ బ్రాంచ్ నూతన భవనానికి భూమి పూజ



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జూలై 19): మోమిన్‌పేట బ్రాంచ్‌లోని వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి కొత్త భవనం నిర్మిస్తున్నట్లు జిల్లా హెచ్ డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య తెలిపారు. శనివారం మోమిన్‌పేట్ మండలంలోని ఎంఆర్ఓ కార్యాలయం వెనుక హెచ్‌డిసిసిబి నూతన భవన నిర్మాణంకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హెచ్‌డిసిసిబి మోమిన్‌పేట్ బ్రాంచ్ అభివృద్ధి మరియు అభివృద్ధిలో నిర్మాణ ప్రాజెక్ట్ ఒక ముఖ్యమైన మైలురాయి అని సూచించారు. భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. కొత్త భవనం తన కస్టమర్‌లకు హెచ్‌డిసిసిబి అంకితభావం మరియు బ్యాంకింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా హెచ్‌డిసిసిబి హైదరాబాద్ జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ శ్రీ కొత్త కుర్మ సత్తయ్య, శ్రీ పట్నోల్ల అంజి రెడ్డి హెచ్ డిసిసిబి డైరెక్టర్/ మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బైండ్ల విజయ కుమార్ మరియు, పిఏసిఎస్ చైర్మన్ లు ప్రవీణ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి రామచంద్ర రెడ్డి, పాటు మోమిన్‌పేట్ తహాసిల్దార్ మనోహార చక్రవర్తి, హెచ్‌డిసిసిబి సిఇఓ భాస్కర సుబ్రమణ్యం మరియు డైరెక్టర్లు, స్థానిక బ్రాంచ్ మేనేజర్ నారాయణరెడ్డి సహ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శ్రీ రాజమాత ఫౌండేషన్ టీం సభ్యులకు ఇన్‌స్పైరింగ్ యూత్ ఆఫ్ ఇండియా అవార్డు



అవార్డు అందుకున్న శ్రీ రాజమాత ఫౌండేషన్ సభ్యులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూలై 19) :

శ్రీ రాజమాత ఫౌండేషన్ చేస్తున్న సేవలకు గాను ఇన్‌స్పైరింగ్ యూత్ ఆఫ్ ఇండియా అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందనా ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ రెడ్డి అన్నారు. శ్రీ రాజమాత ఫౌండేషన్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు గాను నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్ ఆధ్వరంలో అందిస్తున్న ఇన్‌స్పైరింగ్ యూత్ ఆఫ్ ఇండియా అవార్డును శుక్రవారం ఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాలో నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్ ఫౌండర్ అధ్యక్షుడు గురుజన్ మెహత చేతుల మీదుగా ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, రాజేష్‌లు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

ఈ అవార్డు తీసుకోవడం రాజమాత ఫౌండేషన్ టీం సభ్యులకు ఎంతో ఉత్సహాన్ని ఇచ్చిందని, అంతే కాకుండా సేవా రంగంలో మరింత బాధ్యతను పెంచిందని గుర్తు చేశారు. ఫౌండేషన్ సేవలను గుర్తించి ఈ అవార్డును అందించిన నేషన్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్ ఫౌండర్ ప్రెసిడెంట్ గురుజన్ మెహతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బాధ్యతతో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలి

### – కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్



టైర్లలోని నీటిని తొలగించి ప్రక్కన పెడుతున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూలై 19) : పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యమైతుందని పోచారం మున్సిపల్ 12 వార్డు కౌన్సిలర్, టౌన్ షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్ రావు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్ షిప్‌లో శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా టౌన్ షిప్‌లోని పలు బ్లాక్‌లలో పర్యటించి బ్లాక్‌ల మధ్యలో టైర్లు, పుల తొట్లలో నిల్వ ఉన్న నీటిని, రోడ్డుపై నిలిచిన వర్షం నీటిని మున్సిపాలిటీ సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ రావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణతో పాటు అంటువ్యాధులకు దూరంగా ఉండవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ మోహన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తి కుటుంబానికి రూ. 1.50 లక్షల ఆర్థిక సహాయం అందించిన సల్మాన్ ఖాన్



బాల్ రాజ్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న సల్మాన్ ఖాన్.

పరిగి మేజర్ న్యూస్ (జూలై 19): అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తి కుటుంబానికి అండగా ఉండటానికి చికిత్స కోసం రూ.1.50 లక్షలు ఆర్థిక సహాయం అందించారు. హైదరాబాద్ చెందిన యూత్ కరేజ్ సంస్థ ప్రతినిధి సల్మాన్ ఖాన్ పరిగి పట్టణంలోని 11వ వార్డులో బాల్ రాజ్ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని శుక్రవారం బాధితుడి ఇంటికి చేరుకుని ఆ కుటుంబానికి అండగా చికిత్స కోసం రూ.1.50 లక్షలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎదిరే కృష్ణ, మన్నెగూడ మాజీ ఎంపీటీసీ ఆదిల్, కాంగ్రెస్ నాయకులు కుర్వ నరేష్ యాదవ్, షోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేస్తే శిక్ష తప్పదు: రాచకొండ సిపి సుధీర్ బాబు

## వివాహిత హత్య కేసులో నిందితుడయిన భర్తకు జీవిత ఖైదు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 19):తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు.పహాడీ షరీఫ్ పరిధిలో నమోదైన వివాహిత హత్య కేసులో ప్రధాన నిందితుడైన భర్తకు జీవిత ఖైదుతో పాటు 1000రూపాయల జరిమానా విధించబడిందన్నారు. పహాడి షరీఫ్ పరిధిలో ఒక వ్యక్తి తన భార్యను తరచుగా వేధింపులకు గురిచేసి ఆవేశంలో హత్య చేసిన ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.వివరాల ప్రకారం బాలాపూర్ మండల్ జల్ పల్లి గ్రామం వాదియే ముస్తఫా కాలనీకి చెందిన మహమ్మద్ నసీరుద్దీన్ అలియాస్ ఫహాదుద్దీన్ వయస్సు 26 సంవత్సరాలు (ఉపాధ్యాయుడు)తన భార్య సల్మా కూడా టీచర్ గా పార్ట్ టైం ఉద్యోగం చేస్తూ తల్లిదండ్రులకు అండగా ఉంటుంది. పెళ్లయిన 5 నెలలకే అర్థమంతరంగా తనను నమ్మి పెళ్లి చేసుకున్న భార్యకు అన్ని విధాలుగా అండగా ఉండాల్సిన భర్త నసీరుద్దీన్ పెళ్లయిన కొన్ని రోజులకే తన భార్యను శారీరకంగా మానసికంగా వేధించడం,తరచుగా కొట్టడం మొదలుపెట్టాడు మొదట్లో వాళ్ల మధ్య వచ్చిన గొడవలు సమయంలో ఇరు కుటుంబాల పెద్దలు సర్ది చెప్పడం జరిగింది. కానీ రోజులు గడిచే కొద్ది భర్తలోని క్రూరత్వం చివరికి సదరు మహిళ ప్రాణం పోయేలా చేసింది.అదనపు కట్నం



కోసం తన భార్యను వేధిస్తూ 2016లో అతడు తన భార్యను గొంతు నులిమి హత్య చేశాడు. సదరు మహిళ సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి,సాక్షాదారాలతో గురువారం కోర్టులో హాజరు పరిచారు.సాక్షాధారాలు పరిశీలించిన కోర్టు ప్రధాన నిందితుడు నసిర్ఉద్దీన్‌కు జీవిత ఖైదుతో పాటు వేయి రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా నేరస్తులకు కమిషనర్ హెచ్చరిక...... మహిళల పట్ల నేరాలకు, వేధింపులకు పాల్పడే వారిని ఉపేక్షింబోమని, వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ సుధీర్ బాబు హెచ్చరించారు. రాచకొండ పరిధిలో అన్ని రకాల నేరాల్లో నిష్పాక్షిక, వేగవంతమైన దర్యాప్తు ద్వారా నేరస్తులకు గరిష్ట శిక్ష పడేలా పని చేస్తున్నామని తెలిపారు. నేరాలు అదుపులో ఉంచడానికి అన్ని రకాల చట్టపరమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.రాచకొండ అధికారులు, సిబ్బంది సమర్థవంతమైన పని తీరు వల్ల శిక్షా రేటు పెరుగుతోందని, నేరాల శాతం క్రమేపీ తగ్గుతోందని తెలిపారు.

# ఆనంద్ నగర్ లేఔట్ పరిశీలన

- ప్రజా భవన్‌లో పిర్యాదు చేసిన ఆనంద్ నగర్ కాలనీ వాసులు
- లేఔట్‌ను పిర్యాదు దారులతో కలసి పరిశీలన చేసిన ఎంపీవో నంద కిషోర్
- మా ఇంటి స్థలాలు మాకు దక్కేలా సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలి
- ఆనంద్ నగర్ బాధిత ప్లాట్ యజమానులు





మేడ్చల్ జిల్లా మేజర్ న్యూస్ (జులై 19): ఆనంద్ నగర్ లేఔట్ బాధిత పిర్యాదు దారులతో కలసి ఎంపీవో నందకిషోర్ స్థల పరిశీలన చేశారు.శుక్రవారం నాడు మే నెల 24 నాడు ప్రజా భవన్ లో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి చేసిన పిర్యాదు మేరకు మండల పంచాయతీ అధికారి నందకిషోర్ పంచాయతీ కార్యదర్శి గంగన్న తో కలిసి ఆనంద్ నగర్ లేఔట్ స్థల పరిశీలన చేశారు.ఈ మేరకు వివరాల్లోకి వెళితే.. 1982 సంవత్సరం లో ఆనంద్ నగర్ పేరుతో సుమారు 42 ఏళ్ల క్రితం భోగారం గ్రామానికి చెందిన రాగి కుటుంబ సభ్యులు అమర్నాథ్ రియల్ వ్యాపారి తో కలసి పెద్ద లేఔట్ ఏర్పాటు చేశారని బాధిత ప్లాట్ ఓనర్స్ తెలిపారు.ఇందులో సుమారు 2500 పైచిలుకు ప్లాట్లను ఏర్పాటు చేశారని అన్నారు.ఐతే మేము వివిధ రాష్ట్రాలలో ఉద్యోగ,వ్యాపార,నివాస దృష్ట్యా బ్రతుకు దెరువు జీవనం కొనసాగించామని తెలిపారు.ఇది గమనించిన రాగి కుటుంబ సభ్యులు వివిధ రియల్ ఎస్టేట్ ,వ్యవసాయ ఆధారిత వ్యాపారులకు అమ్మజుపారని వారు భూమి ని కబ్జా చేసుకొని, లేఔట్ నామ రూపాలు లేకుండా చేశారని అన్నారు.ఇట్టి విషయమై మేము రాష్ట్ర ఉన్నత న్యాయస్థానలను ఆశ్రయించామని అందులో విజయం సైతం సాధించామని పేర్కొన్నారు. కానీ అట్టి లేఔట్ లో క్షేత్ర స్థాయిలో మేము కబ్జాలో లేమని,ఇట్టి విషయమై మేము పోయిన మే నెలలో తెలంగాణ ముఖ్యమంత్రి జ్యోతి రావు పూలే ప్రజా భవన్ లో పిర్యాదు చేశామని తెలిపారు.ఎలాగైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా ప్లాట్ల యజమానులకు ప్లాట్ల స్థలాలు అప్పగిస్తారని,ఇట్టి విషయంలో మేము కొండంత ఆశతో ఉన్నామని పేర్కొన్నారు.

**ఆనంద నగర్ కాలనీ లేఔట్ పరిశీలన:**

ప్రజా భవన్ లో సీఎం రేవంత్ రెడ్డి కి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో.. కీసర రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ లు 368 నుంచి 395 వరకు ఉన్న పూర్వపు ఆనంద్ నగర్ అనే లేఔట్ స్థలాన్ని గ్రామ కార్యదర్శి గంగన్న పంచాయతీ సిబ్బంది తో కలిసి గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీవో నంద కిషోర్ స్థల పరిశీలన చేశారు.ప్రత్యేక అధికారి పూర్తి వివరాలు జిల్లా ఉన్నతాధికారులకు నివేదించిన అనంతరం దానిపై ప్రభుత్వం ఏం ఆదేశాలు ఇస్తారో వేచి చూడాల్సిందే.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జులై 19): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ప్రక్రియను చేయడం అందుకు అనుగుణంగా లక్ష లోపు రుణాలను రూ. 7000 కోట్ల నిధులు కేటాయించి రుణమాఫీ చేయడం యావత్ తెలంగాణ రాష్టం హర్షించదగ్గ విషయమని మాజీ సర్పంచ్ శరణయ్య అన్నారు. మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శరణయ్య మాట్లాడుతూ ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన ఆమె మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం చరిత్రత్మక నిర్ణయం అన్నారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు రైతు రుణమాఫీ పై మండలంలోని వివిధ గ్రామాల్లో ఊరువాడల్లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దసారి రాజప్ప, మాజీ సర్పంచ్ శరణయ్య, ఏ మల్లేశం, అల్లపురం రమేష్, కోలుముల శ్యామప్ప, ఎర్ర రాజప్ప, సాలే నాగప్ప, మాజీ వార్డ్ మెంబెర్స్ సుంకరి శ్రీనివాస్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు. ఎం రాఘవేందర్.చింతకాయల పెద్ద రాములు గడ్డం రాములు సుంకరి మల్లేష్, గుండప్ప కే రాజు కోస్గి రమేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గుట్కా పట్టివేత



పెద్దెముల్, మేజర్‌న్యూస్ (జులై 19): పెద్దెముల్ మండల పరిధిలోని అత్కూర్ గ్రామ శివారులో పెద్దేముల్ ఎస్ఐ తన సిబందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తుండగా ప్యా సింజర్ ఆటోలో గుట్కా లబించడం జరిగిందని ఎస్ఐ గిరి తెలిపారు. అక్రమంగా గుట్కాను తరలిస్తున్న సలాం పాషాను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. గాజీపూర్‌కి చెందిన ఇతను నిషేధిత గుట్కాలు 1030 వరకు ఉన్నాయని వీటి విలువ సుమారు రూ. 2390 ఉంటుదన్నారు. ఈ గుట్కాను కర్ణాటక రాష్ట్రం లోని కుంచారం గ్రామంలో తక్కువ ధరలకి కొని అక్రమంగా తీసుకొని ఇక్కడికి తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. దీంతో అతనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా




కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 19): తెలంగాణ రాష్ట్రంలోని పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని శుక్రవారం కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు సిద్దు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 8,214 కోట్ల బకాయిలు ఉన్నాయని, రంగారెడ్డి జిల్లాలోనే దాదాపుగా 730 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి జెఎన్‌టీయులో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాల్‌ర్‌షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్ సకాలంలో విడుదల చేస్తామని చెప్పిన నేటికి కార్యరూపం దాల్చలేద న్నారు. సీఎం చెప్పిన మాటలకు కట్టుబడి ఉన్నట్టయితే వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రీయంబర్స్ మెట్ రాక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, కళాశాలల యాజమాన్యాల వేధింపులతో విద్యార్థులు మనో వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మస్కు చరణ్, మండల నాయకులు వినోద్, సందీప్, యోగేందర్, శివ, అభిలాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు –ఎమ్మెల్యే కాలె యాదయ్య



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 19) :అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. నియోజకవర్గంలోని 55మంది లబ్దిదారులకు మంజూరైన రూ.17లక్షల99వేల సీఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతుందన్నారు. సీఎం సహాయనిధి పేదలకు వరం అని, ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకాన్ని పేదలకు అందించడమే తన లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాండు, జనార్దన్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డ్, బెల్టుల పంపిణీ



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై, 19) : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి చేయూతనివ్వాలని ట్రస్మా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గోనె హనుమంత రెడ్డి కోరారు. శుక్రవారం మూడు చింతలపల్లి మండలం కేశవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అద్రాస్ పల్లి లోని ప్రాథమిక పాఠశాలలో 250 మంది విద్యార్థులకు రూ.25 వేల విలువచేసే ఐడి కార్డులు, బెల్టులు, టైలను పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి తోడ్పాటునందించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, రాజశేఖర్, ఫిజికల్ డైరెక్టర్ గోపాల్ చారి, అద్రాస్ పల్లి పంచాయతీ సెక్రెటరీ ఉషారాణి, బిల్ కలెక్టర్ విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో మకర తోరణం ఏర్పాటు

### దాత డీజీ వెంకటేష్ గౌడ్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై 19) : నల్ల పోచమ్మ ఆలయంలో దాత సహకారంతో మకర తోరణం ఏర్పాటు చేశారు. మండల కేంద్రం శామీర్‌పేట శ్రీనల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి శామీర్‌పేటకు చెందిన డీజీ వెంకటేష్ గౌడ్ దాతగా ముందుకు వచ్చి మకర తోరణం శుక్రవారం అందజేశారు. బ్రాహ్మణుడు పవన్ కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మకర తోరణం అలంకరించారు. ఈ కార్యక్రమంలలో గ్రామస్తులు డి జి సాయిలు గౌడ్, అక్షయ్ కుమార్, నరేష్, సుధాకర్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి సమయంలో దొంగచాటున చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి



నరికి వేసిన చెట్ల దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 19) : జాతీయ రహదారి అన్నోజిగూడ నారాయణ కళాశాల సమీపంలో రాత్రి సమయంలో దొంగచాటున చెట్లు నరికివేసిన వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్దం శ్రీనివాస్ రెడ్డి కోరారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ నారాయణ జునియర్ కళాశాల సీమపంలో హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి వెంబడి ఏపుగా పెరిగిన చెట్లను రాత్రి సమంలో దొంగచాటున నరికివేశారని తెలిపారు. ఒక్క ప్రక్క ప్రభుత్వం చెట్లు పెంచాలని చెపుతుంటే మరో ప్రక్కకొంత మంది వ్యక్తులు దొంగచాటున చెట్లు నరకడం ఏమిటని, దీనిపై ఫారెస్ట్ అధికారులకు పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. అధికారులు చెట్లు నరికిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన ఎలక్ట్రిషియన్ నాగేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- పబ్లిక్ వాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పడిగల అశోక్



వికారాబాద్, మేజర్ న్యూస్(జూలై 19): విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన ఎలక్ట్రిషియన్ నాగేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పబ్లిక్ వాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పడిగల అశోక్ అన్నారు.వికారాబాద్ పట్టణంలోని అనంతగిరిపల్లికి చెందిన ఉమ్మెంతల నాగేష్ ఎలక్ట్రిషన్ వృత్తి మీద ఆధారపడి ఎలక్ట్రిషియన్ పనిచేస్తూ భార్య,పిల్లలతో కలిసి చేవెళ్లలో ఉంటున్నాడని తెలిపారు.వృత్తిరీత్య నాగేష్ రోజు మాదిరిగానే గురువారం నాడు పని నిమిత్తం ఒక ఇంట్లో ఎలక్ట్రిషన్ కరెంటు పని చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి నాగేష్ మృతిచెందాడని ఆయన తెలిపారు.కావున పేద కుటుంబానికి చెందిన నాగేష్ కుటుంటసభ్యులకు ప్రభుత్వం 25 లక్షల ఎక్స్రేషియా మరియు పాప,బాబుకు ప్రభుత్వం ఉచిత విద్య అందించాలని ఆయన తెలిపారు.వికారాబాద్ ఎమ్మెల్యే,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,కలెక్టర్ ప్రతీక్ జైన్ వెంటనే స్పందించి మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

## ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 19): ఓ వివాహిత ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ పట్టణంలో చోటు చేసుకుంది. స్థానిక పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ద్యాచారం గ్రామానికి చెందిన వీణ (35) తన భర్త పట్లోళ్ల శివ కుమార్‌తో కలిసి వికారాబాద్‌లోని బీటీఎస్ కాలనీలో ఉంటున్నారు. భర్త శివకుమార్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శివకుమార్ ఎప్పటిలాగే 18.07.2024 న తన పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చాడు. రాత్రి ఇద్దరు కలిసి భోజనం చేసి వారి గదిలో పడుకున్నారు. శనివారం ఉదయం 5 గంటల సమయంలో నిద్రలేచి చూడగా కూతురు పక్కనే పడుకున్న భార్య లేకపోవడంతో కొంత సేపటికి అనుమానం వచ్చి ఇంట్లో వెతకగా ఒక గదిలో కనిపించింది. ఇంటికి లోపల నుంచి తాళం వేసి ఉండడంతో తలుపు తట్టినా తెరవకపోవడంతో అనుమానం వచ్చి తలుపులు పగులగొట్టి చూడగా సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలు అనారోగ్యంతో బాధపడుతూ ఉరి వేసుకున్నట్లు మృతురాలు తల్లి ఫిర్యాదులో పేర్కొంది. ఆమె ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగరాజు పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



పెద్దెముల్, మేజర్‌న్యూస్ (జులై 19): ప్రమాదావశత్తు విధ్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దేముల్ మండలం బండమీది పల్లి గ్రామంలో జరిగింది. మృతికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బండమీదిపల్లి గ్రామానికి చెందిన వడ్డె హన్మంతు (35) గ్రామ శివారులో ఉన్న తన గ్రామస్థుడు మదిరె రాజు వ్యవసాయ భూమిలో వ్యవసాయ కూలీ పనులకు వెళ్లి, అదే రోజు ఉదయం 8.30 గంటల సమయంలో వ్యవసాయ భూమిలో నీటి డ్రమ్ము కోసం వెళ్లాడు. ఇంతలో పొలం గట్టు దాటుతుండగా.. ప్రమాదవశాత్తూ కరెంట్ వైరు తన ఎడమ కాలికి తగిలి విద్యుత్ షాక్‌తో అపస్మారక స్థితిలోకి వెల్లాడు. గ్రామస్థులు చింతల రాములు, మదిరే రాజు లు గమనించి తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం చికిత్స నిమిత్తం తాండూరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గిరి తెలిపాడు.

## మృతుడి అంత్యక్రియలకు ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

మర్పల్లి,మేజర్‌న్యూస్ (జూలై19): మర్పల్లి మండల పరిధిలోని కల్కోడ గ్రామానికి చెందిన ధావుల రాచయ్య మరణించాడు.ఇట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి మృతుడి అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపగా స్థానిక మాజీ సర్పంచ్ రాచన్న గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి ఎస్ కే ఆర్ పంపిన నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.సంజయ్, యస్. వెంకట్, జోహారి బాబు, రాములు, ప్రశాంత్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ





విద్యార్థులకు నోట్ బుక్స్‌ను అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్ న్యూస్ (జులై 19): సౌదీ అరేబియా యూనివర్సిటీ ప్రొపెసర్ హైదరాబాద్ వాసి డా శ్రీదేవి వారి భర్త సురేష్ ప్రైమర్ స్కూల్ బుద్లాపూర్ ,బ్రహ్మణ్పల్లి పాఠశాలలో విద్యాతులందరికి నోట్ బుక్స్ పెన్ బిస్కెట్‌లు డోనేట్ చేశారు. ఈ కార్యక్రమంలో దోమ విద్యాధికారి హరించంద్ర పాల్గొని మా మండలంలో ఉన్న చాలా ఊర్ల పాఠశాలలో చాలా పేద విద్యార్థుల ఉంటారు వారికి నోట్ బుక్స్ ఇచ్చిన ందుకు ధన్యవాదాలు తెలిపి ఇంకా చాలా స్కూల్‌లో పేద విద్యార్థులు ఉంటారరని వారికి కూడా ఇస్తే బాగుంటుందని భవిష్యత్ లో ఇంకా అనేక మంది పేద విద్యార్థులకు మీరు సేవ చెయ్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూ ర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్యా నాయక్ జిల్లా జెఏసి నాయకుడు ముకుంద నాగేశ్వర్, రాములు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి , లక్ష్మణ్, బుద్లాపూర్ మాజీ సర్పంచ్ మధావులు,పాండు నాయక్, సీఆర్ పీ రెడ్యానాయక్ శ్రీశైలం ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

### చేసిన బొంపల్లి గ్రామ రైతులు



దోమ, మేజర్‌న్యూస్ (జులై 19): మొదటి విడతలో భాగంగా రుణ మాపి లక్ష లోపు ఉన్న రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,స్థానిక ఏమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి బొంపల్లి గ్రామ రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ విదంగా రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే చెప్పిన విదంగా రైతుల పక్షపతిగా రైతు సంతోషాన్ని కోరుకుంటున్నట్లు ఏ పార్టీ ఇప్పటి వరకు ఏకదాపిగా రుణమాఫీ చేయలేదని మేము అందరమూ రైతులము కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉంటామని లిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పెద్దలు మాజీ సర్పంచ్‌లు కోళ్ల సురేష్, గాంధే రాములు, అంతిరెడ్డి, నర్సింహారెడ్డి, బాబు, శేఖర్, రాము, బషీర్, ఖలీమ్, ఇంత్యజ్, భాస్కర్, మల్లారెడ్డి, ప్రభాకర్ రమేష్, మహేష్, ముబేర్, అశోక్, యాదయ్య, నర్సిములు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి చార్జింగ్ మోటార్ సైకిల్ అందజేత



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూలై 19): బొంరాస్‌పేట్ మండలంలోని లగచర్ల గ్రామానికి చెందిన దివ్యాంగుడు మున్నూర్ నర్సిములుకు చార్జింగ్ మోటార్ సైకిల్‌ను శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి సహకారంతో మోటార్ సైకిల్‌ను అందించడం జరిగిందని తెలిపారు.

# వైభవంగా బ్రహ్మశ్రీ గురూజి అనిల్ కుమార్ జోషి శోభాయాత్ర

## ★తరలివచ్చిన వివిధ రాష్ట్రాల, ప్రాంతాల భక్తులు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 19): గురుపౌర్ణమి పురస్కరించుకుని బ్రహ్మశ్రీ గురూజి అనిల్ కుమార్ జోషి శోభ యాత్ర వైభవంగా నిర్వహించారు. శుక్రవారం కందుకూరు మండల కేంద్రం నుండి ప్రారంభమైన శోభయాత్ర మండంలోని శ్రీ నిఖిల్ చేతన్ కేంద్రం వరకు యాత్ర సాగింది. స్వామి నిఖిలేశ్వరానంద విగ్రహంతో రథయాత్ర పల్లకీ సేవలతో యాత్ర కొనసాగింది. కోలాటాలు,నృత్యాలు, డప్పు వాయిద్యాల మధ్య యాత్ర వైభవంగా సాగింది. వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. శని, ఆదివారాలలో గురుపౌర్ణమి ఉత్సవాలు జరుగనున్నాయి.

# పంట ఋణ మాఫీతో అన్నదాతల ఆనందం

## ★నేదునూరులో సీఎం చిత్రపటానికి రైతులు క్షీరాభిషేకం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 19): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలలో రైతు ఋణ మాఫీతో అన్నదాతలలో ఆనందం వెల్లివిరిసింది. శుక్రవారం కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో లక్ష రూపాయల ఋణమాఫీ చేసిన సందర్భంగా మండల కోఆర్డినేటర్ ఎండి.అఫ్జల్‌బేగ్, మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులు క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం, సరైనా ఆలోచనతో పకడ్బంది ఆచరణతో అన్నదాతకు అండగా ప్రభుత్వం ఆగస్టు 15 లోపు పంట ఋణమాఫీ చేస్తుందని తెలిపారు. 2 లక్షల పంట ఋణమాఫీ చేసి సరికొత్త అధ్యయనాన్ని తిరగరాసారని తెలిపారు. ఈ నెలాఖరులోగా 2 లక్షల రుణమాఫీ జరుగుతుందని వివరించారు. రైతు సంక్షేమ పథకాలతో సీఎం రేవంత్‌రెడ్డి రైతు పక్షపాతిగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బొర్ర సురేష్, గంగుల సురేందర్‌రెడ్డి, రూప్‌చందర్, మాదవరెడ్డి, వరికుప్పల బాబు, నర్సింహ, బాలయ్య, బలవంత్‌రెడ్డి, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, రాములు గౌడ్, సంజీవ,



బాస్కర్, దర్శన్, పర్వేజ్, గణేష్, సద్దాం, పుణ్యమూర్తి, శ్రీశైలం, రాములు, నల్లి లక్ష్మమ్మ, అఫ్జల్‌బేగం, సంజీవరెడ్డి,నాగరాజు, ఆసీఫ్, వెంకటయ్య, శ్రీరాములు, పాండు, సుధాకర్,రాములు, ప్రశాంత్, భిక్షపతి, భాస్కర్,పవన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘంలో 565 మంది రైతులకు పంట ఋణమాఫీ : పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 19): తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రైతు ఋణమాఫీ 2024 పథకం ద్వారా కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార కేద్రంలో 565 మంది రైతులకు రూ.2 కోట్ల 17 లక్షల 75 మాత్రమే మాఫీ అయినట్లు సంఘం చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. సహకార సంఘంలో 1568 మంది రైతులకు రూ.5 కోట్ల 22 లక్షల రూపాయలు రావల్సి ఉండగా 565 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ కావడం జరిగిందని తెలిపారు. సుమారు వెయ్యి మంది రైతులకు ఋణమాఫీ కావాలని అన్నారు. 1 లక్ష రూపాయల పంట ఋణమాఫీలో 33 మంది రైతులు పూర్తిగా అప్పు చెల్లించి ఉన్నారని, వారికి ఋణమాఫీ 7 లక్షల రూపాయాలు చెక్కుల ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. రూ.1.5 లక్షల వరకు 297 మంది రైతులకు, 3 కోట్ల 15 లక్షల రూపాయలు, 2 లక్షల లోపు 116 మంది రైతులకు 1 కోటి 99 లక్షలు రూపాయల పంట ఋణమాఫీ రావాల్సి ఉందని చైర్మన్ పేర్కొన్నారు. పంట ఋణ మాఫీ పొందిన రైతులకు తిరిగి సహకార సంఘంలో కొత్తగా అప్పులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 19) : తెలంగాణ రాష్ట ముదిరాజ్ కో ఆపరేటివ్ చైర్మెన్‌గా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియమితులు కావడంతో మంచిర్యాల ముదిరాజ్ సభ్యుల తరపున పలువురు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ముదిరాజ్‌ల సంక్షేమం, అభివృద్ధికి సహకరించాలని ఆయనను కోరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్, శ్రీరాములు ముదిరాజ్, శివరాజ్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, మణికాంత్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్, జంగయ్య ముదిరాజ్, భిక్షపతి, రవి తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 19) : తెలంగాణ రాష్ట ముదిరాజ్ కో ఆపరేటివ్ చైర్మెన్‌గా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియమితులు కావడంతో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్దపుల్లి కిషన్(కృష్ణ), ఖానాపూర్ మాజీ సర్పంచ్ మన్నె గండయ్యలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## సురభి వాణిదేవికి పుష్పగుచ్ఛం అందజేసిన సిఎల్

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 19) :

శాసనమండలి సభ్యురాలు సురభి వాణిదేవిని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేవారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెంకటయ్య, లింగం గౌడ్, శరత్ చంద్ర శర్మ, మహేష్ నేత తదితరులు పాల్గొన్నారు.



## గుండేపోటుతో మృతిచెందిన వర్ధమాన్ కాలేజీ బస్సు డ్రైవరు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 19) : శంషాబాద్ మండల పరిధిలోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీ బస్సు డ్రైవరు మైలారం రాజు (35) తండ్రి ఏసయ్య కాచారం గ్రామానికి చెందిన వారు. నిన్న ఉదయం 8 గంటలకు హైదరాబాద్ నుండి కాలేజీ విధ్యార్థులతో వస్తున్న టిఎస్07 యుఎమ్8342 నెంబరుగల బస్సును రాజు తోలుకుంటు వస్తుండగా మార్గమధ్యలో శివరాంపల్లి పిల్లర్ నెంబరు 287 వద్ద అకస్మాత్తుగా రాజుకు గుండేపోటు రావడంతో బస్సును ప్రక్కకి తీసుకునగానే డ్రైవరు రాజు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు రాజును పోస్టుమార్టం నిమిత్తం మృత దేమాన్ని ఉస్మానియాకి తరలించారు. వెంటనే స్పందించిన కాలేజీ యాజమాన్యం రాజు కుటుంభాకి అండగా వుంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిల్కమర్రి నర్సింమా స్పందిస్తు అహర్నిశలు వర్ధమాన్ కాలేజీ విధ్యార్థులకోసం సేవలందించిన మైలారం రాజు కుటుంభానికి కాలేజీ యాజమాన్యం అండగా నిలువాలి కాలయాపన చేయకుండా అతనికి కాలేజీ తరఫున ఎక్స్‌గ్రేషియా ప్రకటించి వెంటనే ఆయన కుటుంబాన్ని పరామర్శించి అందచేయాలని ఆయన డి మాండ్ చేశారు.

## గుమ్మడవెల్లి పాఠశాలకు దాతలు క్రీడా పరికరాలు అందజేత

### ★ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు, ఉపాధ్యాయులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 19): ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే దాతల సహకారం ఎంతో అవసరమని తాజా మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ అన్నారు. మండలంలోని గుమ్మడవెల్లి ప్రభుత్వ పాథమికోన్నత పాఠశాలకు బ్యాంక్ ఆఫ్ బరోడ పంజగుట్ట బ్రాంచ్ మేనేజర్ రఘుకిషన్ తన తల్లిదండ్రులు శైషాలి వేణుగోపాల్ రావుల పేరిట శుక్రవారం రూ. 30 వేల విలువగల క్రీడా పరికరాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, దాతలు ముందుకు వచ్చి సహకారం అందించడం అభినందనీయమన్నారు. వారికి ఉపాధ్యాయులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, ఉపాధ్యాయులు శ్రీకాంత్, విజయదుర్గ, రాధిక, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నగర కార్యదర్శిగా రాజేష్ నాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై 19): మహేశ్వరం నగర అభ్యాస వర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ హాల్ లో నిర్వహించడం జరిగింది. మహేశ్వరం నూతన నగర కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. నగర అధ్యక్షుడిగా శ్రీనివాస్ నగర కార్యదర్శిగా నినావత్ రాజేష్ నాయక్‌ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్య సమితి సభ్యులు కందడి శ్రీరామ్ అనంతరం మాట్లాడుతూ 1949 లో జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ప్రారంభమై నేడు దేశం మొత్తం విస్తరించిది అని చెప్పారు. ఏబీవీపీ దేశం కోసం పనిచేస్తుంది అని విద్యార్థులు పట్ల నిరంతరం పోరాడుతుందని తెలిపారు. వీరప్పట్నం జిల్లా కన్వీనర్ ఎం సాయి చరణ్ మాట్లాడుతూ కార్యకర్తలు లక్షణాలు జాతీయ జెండా గురించి ప్రాణాలు లెక్క చేయకుండా జాతీయ జెండా కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల గురించి కార్యకర్తలను ఉద్దేశించి తెలియజేయడం జరిగింది.పూర్వ నగర కార్యదర్శి జమాల్ పూర్ రాఘవేంద్ర మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి జరిగిన కార్యక్రమాలు నివేదిక తెలియజేయడం జరిగింది. నగర జాయింట్ సెక్రెటరీగా ప్రవీణ్, సయీద్, ప్రణీత్, అభిలాష్, బజట కన్వీనర్ గా టిల్లు ,బజబ కన్వీనర్ గా శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ గా రోహిత్, కెల్ కన్వీనర్ గా అర్జున్, హాస్టల్ కన్వీనర్ గా ప్రసాద్,నగర ఉపాధ్యక్షులుగా ధనుష్,చరణ్,సిద్ధు,చరణ్, నగర కార్యవర్గ సభ్యులుగా నందు, శివ, మనీ, మేనేందర్, అభిలాష్, ప్రవీణ్, వినయ్, ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పార్కింగ్కు నిలయంగా సుతారిగూడెం ప్రధాన రహదారి

● రోడ్డుకిరువైపులా భారీ కంటైనర్లు, లారీలు, టిప్పర్లు ● రహదారి కుషించుకుపోయి ప్రమాదాలు జరిగే అవకాశం ● నిత్యం అవస్థలు పడుతున్న ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు



రోడ్డుకు ఇరువైపుల భారీ వాహనాలు

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 19) :స్థానిక మేడ్చల్ చెక్ పోస్ట్ నుంచి సుతారిగూడెం వెళ్లే ప్రధాన రహదారి అక్రమ పార్కింగ్ కు నిలయంగా మారింది. మేడ్చల్ చెక్ పోస్ట్ నుంచి సుతారిగూడెం గ్రామ చెరువు వరకు రహదారికి ఇరువైపులా భారీ కంటైనర్లు, లారీలు, టిప్పర్లు అక్రమంగా నిలిపి ఉంచుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా కొంతమంది ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలుగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాల యజమానులు పార్కింగ్ జోన్ గా వినియోగించుకుంటున్నారు. 24 గంటలు అక్రమ పార్కింగ్ వల్ల సదరు రహదారి కుచించుకుపోయింది. అక్రమ పార్కింగ్ వల్ల ప్రయోజనం లేకుండా పోయింది. సామాన్య ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రహదారి ఇరుకుగా ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రహదారి పక్కన భారీ లోడుతో ఉన్న కంటైనర్లు, లారీలు, టిప్పర్లను నిలిపి ఉంచడంతో ఆ మార్గంలో పురపాలక సంఘం సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టేందుకు అక్రమ పార్కింగ్ ఆటంకంగా మారింది. ద్విచక్ర వాహన చోదకులకు ఎదురుగా ఓవర్ టేక్ చేసి వస్తున్న వాహనాలతో అదుపుతప్పి గాయాలపాలవుతున్నారు. ఇక మద్యం తాగి వాహనాలు నడపడం, మైనర్లు, ట్రిపుల్ రైడింగ్‌తో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు స్పందించి అక్రమ పార్కింగ్ నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు

### ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షుడు గోనె హనుమంత్ రెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై, 19) : క్రీడాకారులకు క్రీడా దుస్తులను వ్యాయామ ఉపాధ్యాయుడు అందజేశాడు. మూడు చింతలపల్లి మండలం కేశవరం పాఠశాలలో క్రీడా ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి బదిలీపై శామీర్ పేటకు పీడీగా వెళ్తున్న గోపాల్ చారి విద్యార్థులకు రూ.10500/- ఖర్చు చేసి క్రీడా దుస్తులను అందించాడు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షుడు గోనె హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనపరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. క్రీడాకారులపై అభిమానంతో వ్యాయామ ఉపాధ్యాయుడు క్రీడా దుస్తులు అందించాడని, ఉపాధ్యాయునికి హనుమంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంప్రద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్లక్ష్యం

● పుస్తెలతాడు గిరివి పెట్టి డబ్బులు కడతానన్న మృతుని చెల్లె కవిత ● చికిత్స పొందుతూ ఆర్.వీ.ఎం ఆస్పత్రిలో జింక స్వామి మృతి






మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 19) : వైద్య చికిత్స కోసం వచ్చిన వ్యక్తి బంధువులు డబ్బులు చెల్లించకపోవడంతో చికిత్స అందించాల్సిన వైద్యుల నిర్లక్ష్యంతో మరో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా చేగుంట మండలం మక్కరాజిపేట గ్రామానికి చెందిన జింక స్వామి(40) అనే వ్యక్తి అనారోగ్యంతో చేగుంట పట్టణంలోని వైద్యుడి సలహా మేరకు చికిత్స నిమిత్తం మేడ్చల్ పట్టణంలోని సంప్రద మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో బుధవారం సాయంత్రం సుమారు ఎనిమిది గంటల సమయంలో కుటుంబ సభ్యులు అడ్మిట్ చేశారు. రోగిని అడ్మిట్ చేసుకునే సమయంలో ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం రూ.34వేలు చెల్లించాలని ఆస్పత్రి యాజమాన్యం తెలుపడంతో మృతుని బంధువులు రూ.34 వేలు చెల్లించడంతో మృతుడు జింక స్వామికి సంప్రద మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు చికిత్స మొదలు పెట్టి మృతుని ఆరోగ్య పరిస్తితి టెస్టులు నిర్వహించిన అనంతరం తెలుసుకున్న తర్వాత ఐసీయూలోకి మార్చాలని మృతుని కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో ఐసీయూలో ఉంచి వైద్యం చేయించడానికి అయ్యే ఖర్చును మేము భరించలేమని సదరు వైద్యులకు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో చికిత్స అందిస్తున్న వైద్యులు డబ్బులు చెల్లిస్తేనే వైద్యం చేస్తామని కరాఖండిగా చెప్పడంతో డబ్బులు చెల్లించడానికి అవసరమైతే నా మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెల తాడును గిరివి పెట్టి లక్ష రూపాలైన చెల్లిస్తాను దయచేసి చికిత్స చేయండని మృతుని చెల్లె కవిత చెప్పినప్పటికి ఐసీయూలోకి మార్చి చికిత్స అందించాల్సిన వైద్యులు పట్టించుకోలేదని మృతుని చెల్లె కవిత, భార్య, బంధువులు ఆరోపించారు. మరుసటి రోజు (గురువారం) రాత్రి 8 గంటల ప్రాంతంలో రోగి ఆరోగ్య పరిస్థితి విషమించింది మీరు వెంటనే మరో ఆసుపత్రికి తీసుకెళ్లాలని మృతుని కుటుంబ సభ్యులకు తెలిపి వారికి తెలియకుండానే సంప్రద మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం ఓ ప్రైవేట్ అంబులెన్స్ ను మాట్లాడి రోగిని షిఫ్ట్ చేసే ప్రయత్నం చేసింది. విషయం తెలుసుకున్న రోగి బంధువులు ఇదేంటని ప్రశ్నిస్తే ఐసీయూలో ఉంచి వైద్యం అందిస్తే ఆరోగ్యం కుదుటపడేది అందుకు అయ్యే ఖర్చు మీరు కట్టలేదు. కాబట్టి రోగి ఆరోగ్యం క్షీణించిందని ఇందుకోసం వేరే ఆసుపత్రికి తీసుకెళ్లాలని జవాబు చెప్పారని మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు. మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వేరే ఆసుపత్రికి ఎలా షిఫ్ట్ చేస్తారంటూ మృతుని బంధువులను నిలదీయడంతో వారు ఎలాంటి సమాధానం చెప్పకుండా మొహం చాటేయడంతో మృతుని బంధువులు సిద్దిపేట జిల్లా పరిధిలోని లక్ష్మక్కపల్లిలో ఉన్న ఆర్.వి.ఎం ఆస్పత్రికి గురువారం రాత్రి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం 7.30 గంటల సమయంలో మృతి చెందినట్లు మృతుని బందువు మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామానికి చెందిన యాదగిరి తెలిపారు. జింక స్వామి మృతికి మేడ్చల్ పట్టణంలోని సంప్రద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందాడని రోగి బంధువులు ఆరోపిస్తున్నారు.

### దమ్మాయిగూడ సమస్యలపై...

## ఈటెలను కలిసిన గాలి సంపత్



కీసర,మేజర్ న్యూస్(జులై,19):దమ్మాయి గూడ మున్సిపల్ సమస్యల పరిష్కారం కొరకు తనవంతు సహకారం ఎల్లపుడు ఉంటుందని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.దమ్మాయిగూడా మున్సిపల్ లోని వివిధ సమస్యలపై బిజెపి అధికార ప్రతినిధి,రాష్ట్ర రైతు హక్కుల సహకార కమిటీ అధ్యక్షుడు గాలి సంపత్ యాదవ్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌ను శుక్రవారం కాలనీ వాసులతో ఆయనను కలిశారు.ఈ సందర్భంగా అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ... దమ్మాయిగూడ మున్సిపల్‌లో వైకుంత దామం సమస్య ,జవహర్ నగర్ డంపింగ్ యార్డ్,నాగారం నుంచి బాలాజీ నగర్ వరకు రోడ్డు వెడల్పు కొరకు ఎంపీ ఈటెల కు విన్న వించామని పేర్కొన్నారు. ఈ విషయం పై త్వరలో దమ్మాయిగూడ కాలనీలు సందర్శిస్తానని, అట్టి సమస్యలకు తన వంతు సహకారం ఎల్లపుడు ఉంటుందని ఈటెల హామీ ఇచ్చారని అధికార ప్రతినిధి గాలి సంపత్ అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## చాపలు పట్టడానికి వెళ్ళిన యువకుడు గల్లంతు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 19) :చాపలు పట్టడానికి వెళ్ళిన యువకుడు గల్లంతైన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన ఎర్రోళ్ల మల్లేష్ ముదిరాజ్ కుమారుడు ఎర్రోళ్ల సంతోష్ (29), మేకల నరేష్ అనే ఇద్దరు యువకులు కలసి శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో గ్రామ పరిధిలోని చెరువులోకి చేపలు పట్టడానికి వెళ్లారు. చాపలు పట్టే క్రమంలో ఎర్రోళ్ల సంతోష్ గల్లంతయ్యాడు. కాగా సమాచారం అందుకున్న గ్రామస్తులు, కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టినప్పటికి ఫలితం లభించలేదు.

## రాంపల్లి దాయారలో అమ్మ మాట - అంగన్ వాడి బాట

### పిల్లలకు అందించే ఆహార వసతుల పరిశీలన



కీసర,మేజర్ న్యూస్(జులై,19): కీసర మండలం రాంపల్లి దాయార లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో ముఖ్య అతిథి మండల ప్రత్యేక అధికారిణి పూర్ణిమ సింగ్ తో ఎంపీడీఓ గ్యామ లు విచ్చేసి పిల్లలకు మంచి ఆహారాన్ని, వసతులను పరిశీలించి అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు, పురుగుమందుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

**– ఆమనగల్లు మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 19): వానాకాలం పంటల సాగు నేపథ్యంలో విత్తన, పురుగుమందుల డీలర్లు రైతులకు ఎరువులు, పురుగుమందుల కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆమనగల్లు మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి సూచించారు. నిబంధనలు అతిక్రమించే డీలర్లపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటుందని ఆమె హెచ్చరించారు. ఆమనగల్లు మండల కేంద్రంలోని ఎరువులు, పురుగు మందుల డీలర్ షాపులను శుక్రవారం ఏఓ అరుణకుమారి తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్థానిక సూర్య అగ్రిషాప్, వాసుదేవ ట్రేడర్స్, ఆగ్రో రైతుసేవా కేంద్రము, రామాంజనేయ ట్రేడర్స్ రైతుమిత్ర ఆగ్రో ఏజెన్సీస్ తదితర షాపులను తనిఖీ చేసి వానాకాలం పంటలకు సంబంధించి సరిపడా యూరియా డిఏపి తదితర ఎరువులు అందుబాటులో ఉన్నాయా లేవా అని ఆమె పరిశీలించారు. అనంతరం అన్ని షాపులలో ఈ వానకాలం సంబంధించి ఎరువులు సరిపడా ఉన్నాయని గుర్తించారు. అదేవిధంగా అమ్మిన స్టాకును ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించరాదని డీలర్లను ఆదేశించారు.ఆయా షాపులను తనిఖీ చేసిన సమయంలో మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి వెంట వ్యవసాయశాఖ సిబ్బందితో పాటు డీలర్లు సురేష్, శేఖర్, చంద్రమౌళి, నరేష్, అశోక్ తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనులకు సిద్ధం



మణికొండ, మేజర్ న్యూస్(జులై 19)ః మణికొండ మున్సిపల్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ వారి సహకారంతో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల స్థానంలో నూతన తరగతి గదులను నిర్మాణం చేయుటకు ఆర్గనైజేషన్ ప్రతినిధి బృందం మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డితో కలిసి పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఈ. సంజీవ్, ప్రధానోపాధ్యాయులు నిర ంజన్, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు సి.బీరప్ప, నాయకులు రవికాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## నూతన సి.ఐని సత్కరించిన బిఆర్‌ఎస్ నేత పాలకూర్ల రాజుగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 19): మాడ్గుల మండల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన పలుస నాగరాజుగౌడ్‌ను శుక్రవారం మండల పరిధిలోని నాగిల్ల గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నేత పాలకూర్ల రాజుగౌడ్, బిఆర్‌ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి పబ్బు శ్రీనివాస్‌గౌడ్‌లు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరుతూ సి.ఐ నాగరాజుగౌడ్‌ను వారు శాలువాలతో సత్కరించారు. సి.ఐని సత్కరించినవారిలో బిఆర్‌ఎస్ నాయకులు, యువజన సంఘాల నాయకులు చాట్ల యాదయ్య, వడ్డెమోని శేఖర్,బొల్లు కృష్ణ, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## రుణమాఫీ పట్ల ఆర్కపల్లిలో కాంగ్రెస్ నాయకుల సంబురాలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 19): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామి మేరకు రైతులందరికి ఏకకాలంలో 2లక్షల రుణమాఫీని ప్రారంభించడం పట్ల మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో తాజా మాజా సర్పంచ్, డిసిసి కార్యదర్శి ఏర్పుల జంగయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ యాచారం బిక్కుగౌడ్, 7వ వార్డు తాజా మాజీ ఏకగ్రీవ వార్డుసభ్యులు సిరుసవాడ సతీష్‌ప్రజాపతి, మండల కాంగ్రెస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, కిసాన్‌సెల్ మండల మాజీ అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తోలు తిరుపతయ్యల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా గ్రామ కూడలిలో ఏఐసిసి నేత రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిల చిత్రపటాలకు వారు పాలాభిషేకం చేసి రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదం చేసిన కేసులో యువకునికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష

శంకర్పల్లి మేజర్ న్యూస్( జులై 19) బైకును అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి ఓ వ్యక్తి మరణానికి కారణమైన యువకుడికి ఎల్బీనగర్ జిల్లా కోర్టు రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ..10,000 జరిమానా విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2021 సంవత్సరం అక్టోబర్ 7వ తేదీన జబ్బాని కేశవులు అనే యువకుడు, మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామానికి చెందిన బుచ్చిరెడ్డి(41) అనే వ్యక్తిని మోకిలా శివారులోని సుభిషి టౌన్ షిప్ వద్ద అటువైపు నుండి వస్తున్న బుచ్చిరెడ్డి బైక్ ను వ్యతిరేక దిశలో వెళ్లి వేగంగా ఢీకొట్టాడు. దీంతో తీవ్ర గాయాలు కావడంతో బుచ్చిరెడ్డి నీ శంకర్ పల్లి లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిని తరలించగా, అప్పటికే బుచ్చిరెడ్డి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసిన పోలీసులు శుక్రవారం రోజున ఎల్బీనగర్ అదనపు జిల్లా కోర్టులో నిందితుడిని తగు సాక్షాలతో హాజరు పరిచారు. విచారణ చేపట్టిన న్యాయమూర్తి నిందితుడు కేశవులకు(24) కు రెండు సంవత్సరాల జైలు శిక్షరూ.. 10,000 జరిమానా విధించారు.

## డ్రైనేజీ మరమ్మత్తులకు కృషి : కౌన్సిలర్ లక్ష్మీనారాయణ



జల్, పల్లి మేజర్ న్యూస్ (జూలై 19):జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీ రామ కాలనీ 18వ వార్డులో గల డ్రైనేజీ సమస్యల మరమ్మత్తులకు కృషి చేస్తానని అన్నారు కౌన్సిలర్ లక్ష్మి నారాయణ. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 18వ వార్డు శ్రీరామ హిల్స్ ప్రధాన బస్ స్టాప్ వద్ద గత కొన్ని రోజులుగా డ్రైనేజీ మురుగు నీటితో జనం అవస్థలు పడుతున్నారు.దాని కారణంగా ప్రధాన రోడ్డులో మురుగునీరు రావడంతో స్థానికంగా ఉన్న ప్రజలు,ప్రయాణికులు దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.విషయం తెలుసుకున్న కౌన్సిలర్ లక్ష్మీనారాయణ శుక్రవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి శ్రీరామ హిల్స్ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేకూర్చారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.శ్రీరామ కాలనీ 18వ వార్డులో గల సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని అన్నారు.వార్డులో నెలకొన్న సమస్యలపై ప్రజలు ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.తద్వారా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు.

## ఈనెల 21న ఆమనగల్లులో గురుపౌర్ణమి వేడుకలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 19): ఆమనగల్లు పట్టణ సమీపంలోని షిర్డిసాయిబాబా ఆలయంలో ఈనెల 21న గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం 6–30 గంటల నుండి సుప్రభాతం, కాగడహారతి, 7గంటలకు సాయినాధుడి మంగళస్నానం, ఉదయం 8 నుండి 9గంటల వరకు సంస్థాన్ వారి హారతి, అర్చనలు, 9 నుండి 11గంటల వరకు శ్రీసాయి సామూహిక వత్రాలు, 12 నుండి 12–30 గంటల వరకు మధ్యాహ్న హారతి, 1 నుండి 2–30 గంటల వరకు అన్నప్రసాద వితరణ, సాయంత్రం 6గంటలకు ధూపహారతి, 6–40గంటలకు పల్లకీ సేవ , 7–15 గంటలకు శేషహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని వారు వివరించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు తరలివచ్చి గురుపౌర్ణమి వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ ప్రధాన అర్చకులు కోరారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( జూలై 1902): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టిందని, రైతులకు పంట ఋణ మాఫీ చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. శుక్రవారం టీపీసీసీ ప్రచారకమిటీ సభ్యులు సామిడి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, పీసీసీ సభ్యులు దేప భాస్కర్‌లు పాల్గొని సీఎం చిత్రపటాని పాలిభిషేకం చేశారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు ఆమనగల్లు మండలంలో వనమహోత్సవం

**★ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**★ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులంతా హాజరై విజయవంతం చేయాలి : ఎంపిడిఓ కుసుమమాధూరి**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 19): ఆమనగల్లు మండలం మేడిగడ్డతాండలో శనివారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కుసుమమాధూరి తెలిపారు. ఉదయం 11గంటలకు ప్రారంభ మయ్యే ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు వనమహోత్సవ కార్యక్రమ వివరాలను శుక్రవారం ఎంపిడిఓ వెల్లడిస్తూ వనమహోత్సవంలో భాగంగా ఉదయం మండల పరిషత్ కార్యాలయ ఆవరణ నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం మండల పరిధిలోని మేడిగడ్డ తాండ రోడ్ సైడ్ వెంచర్‌లో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వశాఖల అధికారులు హాజరై విజయవంతం చేయాలని ఎంపిడిఓ కుసుమమాధూరి కోరారు.

## రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ సొసైటీ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 19) : తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ సొసైటీ చైర్మెన్‌గా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియమితులు కావడంతో ఆయనను పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం నాయకులు కుమ్మరి శేఖర్, సోమాయల మల్లేష్ ముదిరాజ్, బుడాల అరుణ్‌కుమార్ ముదిరాజ్, మొద్దు సాయిరామ్ ముదిరాజ్, కొండె సాయి యాదవ్, కుమ్మరి లక్ష్మన్, మొద్దు రాకేష్ ముదిరాజ్, భాపాస్ సాయి తివారి తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ బృందావన్‌కాలనీలో బంగారు మైసమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 19) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బృందావన్ కాలనీలో బంగారు మైసమ్మ దేవాలయంలో బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం ముగిసింది. గురువారం సాయంత్రం ప్రారంభమైన పూజా కార్యక్రమాలు శుక్రవారం మధ్యాహ్నం వరకు కొనసాగాయి. మూలా నక్షత్రయుక్త కన్య లగ్న ముహూర్తంలో బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీ సుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కొల్కులపల్లిలో అట్టాహాసంగా రుణమాఫీ సంబురాలు

★ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మండల మాజీ ప్రజాప్రతినిధులు

★డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం







మాడ్గుల, మేజర్‌న్యూస్ ( జూలై 19): రైతులకు వరంగల్ డిక్లరేషన్ సాక్షిగా తెలంగాణ ప్రదేశ్ కమిటి అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో కలిసి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామి మేరకు రైతులకు ఏకకాలంలో 2లక్షల రూపాయల లోపు పంట రుణాలను మాఫీ చేయడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి జేజేలు పలుకుతూ మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలో శుక్రవారం రుణమాఫీ సంబురాలు అట్టాహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు , ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి, మాడ్గుల తాజా మాజీ జడ్‌పిటిసి సభ్యులు గౌరవం ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, డిసిసి కార్యదర్శి, ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య,కలకొండ తాజా మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా అన్నదాతలను ఆదుకునేందుకు రెండు లక్షల రూపాయలలోపు పంట రుణాలన్నింటిని మాఫీ చేసిన ఘనత కేవలం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రుణమాఫీ లిస్టులో పేరులేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన రైతులందరికీ ఆగస్టు 15లోగా 2లక్షల రూపాయల లోపు పంట రుణాలన్నీ మాఫీ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, కాంగ్రెస్ సీనయర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, నల్లజెర్వు కాంగ్రెస్ నాయకులు వడ్డెపల్లి నవీన్‌గౌడ్, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, కొల్కులపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ రాజగోని రమేష్‌యాదవ్, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, కాంగ్రె స్‌నాయకులు సిరగోని సత్యంయాదవ్, బజారు, పులికంటి మైసయ్య, జెల్ల రమేష్‌గౌడ్, రడంపల్లి రమేష్, చంద్రమౌళి, దుర్గాప్రసాద్ యాదవ్, మేరావత్ రమేష్‌నాయక్, రైతులు, ఏఇఓలు రాధమ్మ, రాజేష్‌నాయక్, భూదేవి, నవ్య, జోత్స్న, వాహిని పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజు చేస్తాం

- చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ - షాబాద్ మండల కేంద్రంలో ఘనంగా రైతు రుణమాఫీ సంబరాలు



షాబాద్ మేజర్ న్యూస్ (జూలై 19) :ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజుగా చూడాలనే గొప్ప లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే రైతు రుణమాఫీ పథకమని చేవెళ్ల కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ “ అన్నారు.ఆయన ఆధ్వర్యంలో షాబాద్ లో శుక్రవారం నిర్వహించిన రైతు సంబరాల్లో భాగంగా రైతులతో కలిసి గ్రామంలో సంబరాలు నిర్వహించారు.సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఇంఛార్జి భీమ్ భరత్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, వరంగల్ డిక్లరేషన్ ద్వారా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రూ.2లక్షల రూపాయల రుణమాఫీ చేయడం దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకోని సాహసోపేతమైన నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్నారన్నారు. మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ అప్పచెబితే కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ చేసిన అప్పులు తీర్చుతూ, వడ్డీ కడుతూ రూ.61లక్షల కోట్లతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలుచేస్తోందన్నారు. అందులో రూ.31వేల కోట్లు రైతులకే వెచ్చించిందన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన అభయ హస్తం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ఆరు నెలల్లో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రభుత్వం రూ.30వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు.మహిళల ఆత్మగౌరవం కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్ సౌకర్యంతో 63కోట్ల మహిళలు ఉచితంగా ప్రయాణించారని, అందుకు ప్రభుత్వం రూ.2,153లక్షల కోట్లు ఆర్టీసీకి కేటాయించిందన్నారు.40లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చేందుకు రూ.168కోట్లు ఖర్చు చేసిందన్నారు.గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్‌ను 46లక్షల మందికి ఇచ్చేందుకు రూ.168కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి రూ.680కోట్లు చెల్లించగా, 40లక్షల మంది లబ్ధి పొందారన్నారు. ఆగస్టు 15 లోగా రూ.2లక్షల రుణమాఫీ ఏక కాలంలో అవుతుందన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని అధిక సంఖ్యలో సీట్లు సాధించుకోవాలని,అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి రామ్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రవిందర్ రెడ్డి,చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్ రాం,రవీందర్ రెడ్డి,చల్ల మాధవరెడ్డి,మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య,తమ్మలి రవీందర్,మద్దూరి మల్లేష్ ,కేశారం చెన్నయ్య,పామేన నర్సింలు,సంతోష్ రెడ్డి ,అస్మాత్ పాషా, అక్తర్ పాషా, గౌరీశ్వర్, చెంద్రయ్య, మాజీ సర్పంచ్ శివకుమార్ యాదవ్, షాబాద్ పహిల్వాన్, తొంట వెంకటయ్య, గూడూరు శ్రీను కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైతు రుణమాఫీతో రైతుల సంతోషం

–ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

–చేవెళ్లలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 19) ః రైతు రుణమాఫీతో రైతులంతా సంతోషంగా ఉన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే కట్టుబడి ఉంటుందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ల మండల ర్యాలీ నిర్వహించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతులకు ఒకేసారి లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని, రూ.2లక్షల రుణమాఫీ మూడు దఫాలుగా మాఫీ చేయనుందన్నారు. మొదటి విడతలో రూ.లక్షలోపు మాఫీ చేసిందని, ఆగస్టు 15లోపు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ఏ పథకాలు ప్రజలకు అందలేవని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఇచ్చిన మాటకు సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని, రుణమాఫీ చేయడంతో రైతులు సంబరాలు జరుపుకుంటున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో రైతులకు మరిన్ని మంచి రోజులు వస్తాయన్నారు.అదేవిధంగా చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, ముడిమ్యాల, గుండాల సొసైటి చైర్మెన్లు గోనె ప్రతాప్‌రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, పడాల రాములు, రాంచెంద్రయ్యగౌడ్, జనార్దన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, నాయకులు భూమిరెడ్డి, చంద్రయ్య,బక్కయ్య, సత్యనారాయణ, మల్లారెడ్డి, శంకరయ్య, గోపాల్, వెంకటయ్య, రాములు, శివయ్య, సంజీవరెడ్డి, మల్లేష్, లింగమయ్య, జావీద్, సాయినాథ్‌గౌడ్, కృష్ణాగౌడ్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్**



శంకర్పల్లి మేజర్ న్యూస్( జులై 19)ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ లో కమిషనర్ శ్రీనివాస్ తో కలిసి ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాలలో చెత్త, చెదారం నిల్వ ఉంచుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే దోమలు మరియు ఎటువంటి క్రిమి కీటకాలు దరిచేరవని వారు అన్నారు. ఇండ్ల ముందు గుంతల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని సూచించారు. గురు వెచ్చని నీటిని త్రాగాలని, వేడి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అక్కడ ఆరోగ్యం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాములు, మేనేజర్ అంజన్ కుమార్, టిఎంసి అనూష, వార్డు అధికారులు, ఆశా వర్కర్లు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

